RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -237 పేజీలు - 08 వెల - 04/- శనివారం 28 జూన్ 2025

# ఏరోస్పేస్-డిఫెన్స్ పాలసీ 4.0 ప్రకటన

## 2025 నుంచి 2030 వరకు ఈ కొత్త విధానం అమలు

- రాష్ట్రానికి లక్ష కోట్ల రూపాయల పెట్టుబడులు ఆకర్షించడమే ప్రధాన లక్ష్యం
- వచ్చే ఐదేళ్లలో లక్ష మందికి ఉపాధి అవకాశాలు కల్పించాలని టార్గెట్
- ఏరోస్పేస్, డిఫెన్స్ హబ్‌ల కోసం రాష్ట్రవ్యాప్తంగా 23 వేల ఎకరాల గుర్తింపు
- పెట్టుబడులకు వేగంగా అనుమతుల కోసం సింగిల్ డెస్క్ విధానం



2లో

# తొందరపాటు చర్యలొద్దు..

- సింగయ్య మృతి కేసులో మాజీ సీఎం జగన్‌కు తాత్కాలిక ఊరట
- నిందితులపై తొందరపాటు చర్యలు తీసుకోవద్దన్న న్యాయస్థానం
- ఈ మేరకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిన ఏపీ హైకోర్టు
- జగన్‌తో పాటు ఇతరులు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్లపై విచారణ
- కేసు తదుపరి విచారణను జులై 1వ తేదీకి వాయిదా




2లో

# పర్యాటక ప్రాజెక్టులకు పారిశ్రామిక హెూదా




## టూరిజం కాన్‌క్లేవ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు

ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ పర్యాటక చిత్రపటంలో అగ్రస్థానంలో నిలబెడతామని, గ్లోబల్ టూరిజం డెస్టినేషన్‌గా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ధీమా వ్యక్తం చేశారు. పర్యాటక రంగం రాష్ట్ర భవిష్యత్తుకు గేమ్ ఛేంజర్ వంటిదని, అందుకే ఈ రంగానికి పారిశ్రామిక హెూదా కల్పించామని ఆయన స్పష్టం చేశారు. విజయవాడలోని మురళీ ఫార్చ్యూన్ హెూటల్‌లో శుక్రవారం జరిగిన గ్లోబల్ ఫర్ సస్టెయినబుల్ ట్రాన్స్‌ఫర్మేషన్ (జీఎఫ్ఎస్‌టీ) టూరిజం కాన్‌క్లేవ్‌లో ముఖ్యమంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. వెల్‌నెస్, హ్యాపీనెస్ ఫ్యూచర్ డెస్టినేషన్‌గా ఏపీని తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు

2లో

- గేమ్ చేంజర్ కాబట్టే పర్యాటక ప్రాజెక్టులకు పారిశ్రామిక హెూదా: సీఎం చంద్రబాబు
- ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ స్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామన్న సీఎం చంద్రబాబు
- వెల్‌నెస్, హ్యాపీనెస్ డెస్టినేషన్‌గా ఏపీని అభివృద్ధి చేస్తామని స్పష్టీకరణ
- రాష్ట్ర పర్యాటక సలహాదారుగా యోగా గురు బాబా రామ్‌దేవ్‌కు బాధ్యతలు
- పెట్టుబడిదారులకు గంటల్లోనే అనుమతులు, పరిశ్రమలకు ప్రోత్సాహకాల వెల్లువ
- నాలుగేళ్లలో హెూటల్ గదుల సంఖ్యను 15 వేలకు పెంచడమే లక్ష్యం

# కర్నూలు జిల్లాలో రిలయన్స్ భారీ ప్లాంట్..

- రూ.1622 కోట్లతో కూల్ డ్రింక్స్ తయారీ!
- శీతలపానీయాలు, జ్యూస్‌ల తయారీ యూనిట్
- ఈ ప్రాజెక్టు ద్వారా సుమారు 1200 మంది స్థానికులకు ఉపాధి
- 80 ఎకరాల భూమి కేటాయించిన ఏపీ ప్రభుత్వం

అమరావతి **జూన్ 27 ఆంధ్ర ప్రగతి**

ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక అభివృద్ధికి ఊతమిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కర్నూలు జిల్లా సమీపంలో భారీ పరిశ్రమ ఏర్పాటు చేసేందుకు రిలయన్స్ సంస్థకు అనుమతిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ప్రాజెక్టు ద్వారా రూ.1622 కోట్ల పెట్టుబడితో పాటు, స్థానికులకు ఉపాధి అవకాశాలు కూడా లభించనున్నాయి.వివరాల్లోకి వెళితే, శీతలపానీయాలు, పండ్ల రసాలు, మరియు డ్రింకింగ్ వాటర్ తయారీకి సంబంధించిన పరిశ్రమను స్థాపించేందుకు రిలయన్స్ సంస్థ చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదముద్ర వేసింది




మిగతాది 2లో...

# లా విద్యార్థినిపై గ్యాంగ్ రేప్

- కోల్‌కతాలో దారుణం
- కాలేజీలోని సెక్యూరిటీ గార్డ్ గదిలోనే కిరాతకం
- ఓ విద్యార్థి ఘాతుకం.. మరో ఇద్దరి సహకారం
- వారిలో ఒకడు పూర్వ విద్యార్థి, తృణమూల్ కాంగ్రెస్ స్టూడెంట్ యూనియన్ నాయకుడు
- బాధితురాలి తలపై హాకీ స్టిక్‌తో కొట్టి దారుణం
- ముగ్గురు నిందితుల అరెస్టు
- పశ్చిమ బెంగాల్‌లో రాజకీయ దుమారం




6లో

# హైదరాబాద్‌లో ఐఏఎంసీకి రూ.350 కోట్ల భూకేటాయింపు రద్దు

## హైకోర్టు సంచలన తీర్పు

హైదరాబాద్ **జూన్ 27 ఆంధ్ర ప్రగతి** ంతర్జాతీయ ఆర్బిట్రేషన్, మీడియేషన్ సెంటర్ (ఐఏఎంసీ)కు అత్యంత విలువైన ప్రాంతంలో చేసిన భూ కేటాయింపులను తెలంగాణ హైకోర్టు రద్దు చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం గతంలో జారీ చేసిన జీఓలను కొట్టివేస్తూ శుక్రవారం సంచలన తీర్పు వెలువరించింది. ఈ కేటాయింపు నిబంధనలకు విరుద్ధంగా జరిగిందని దాఖలైన ప్రజాప్రయోజన వ్యాజ్యాలపై విచారణ జరిపిన న్యాయస్థానం ఈ నిర్ణయం తీసుకుంది. మిగతాది 2లో...





# పివి సంస్కరణలే దేశాన్ని బలోపేతం చేశాయి

- జయంతి సందర్భంగా స్మరించుకున్న సీఎం రేవంత్

2లో

### తిరుమల కల్తీ లడ్డూ కేసు...

# సుప్రీంకోర్టుకు సిట్ నివేదిక

- రెండు రోజుల క్రితం సీల్డ్ కవర్‌లో నివేదిక సమర్పణ
- దర్యాప్తు పురోగతి, నిందితుల పిటిషన్ల వివరాలు వెల్లడి
- విచారణకు నిందితులు ఆటంకాలు కలిగిస్తున్నారని ఆరోపణ
- సాక్షులను బెదిరిస్తున్నారని నివేదికలో పేర్కొన్న సిట్



అమరావతి **జూన్ 27 ఆంధ్ర ప్రగతి**

తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన తిరుమల లడ్డూ ప్రసాదం కల్తీ వ్యవహారంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసుకు సంబంధించి సిట్ తన విచారణ నివేదికను సర్వోన్నత న్యాయస్థానానికి సమర్పించింది. దర్యాప్తులో వెలుగుచూసిన కీలక అంశాలతో కూడిన ఈ నివేదికను రెండు రోజుల క్రితం సీల్డ్ కవర్‌లో సుప్రీంకోర్టుకు అందజేసింది. మిగతాది 2లో...

# పర్యాటక ప్రాజెక్టులకు పారిశ్రామిక హోదా

అమరావతి **జూన్ 27 ఆంధ్ర ప్రగతి**

భవిష్యత్తు మొత్తం పర్యాటక రంగానిదే అని, అన్ని 'ఇజం'ల కన్నా టూరిజమే గొప్పదని తాను దశాబ్దాల క్రితమే చెప్పిన మాట ఇప్పుడు నిజమవుతోందని చంద్రబాబు అన్నారు. "వ్యవసాయం, ఐటీ, తయారీ రంగాల కన్నా ఎక్కువగా ఉద్యోగాలు కల్పించే సత్తా ఒక్క పర్యాటక రంగానికే ఉంది. ఈ రంగం 20 శాతం వృద్ధి సాధించగలదు. పెట్టుబడులను ఆకర్షించేలా, ప్రజలకు ఆరోగ్యం, సంపద, ఆనందాన్ని పంచేలా 'హెల్తీ, వెల్తీ, హ్యాపీ' నినాదంతో ముందుకు వెళ్తున్నాం," అని ముఖ్యమంత్రి వివరించారు. రాష్ట్రంలో కలియుగ దైవం వేంకటేశ్వర స్వామి ఆలయం, శ్రీశైలం సహా అనేక పుణ్యక్షేత్రాలు, వెయ్యి కిలోమీటర్ల సుదీర్ఘ తీరప్రాంతం, కోనసీమ అందాలు, హార్సిలీ హిల్స్ వంటివి ఏపీకి గొప్ప ఆకర్షణలని ఆయన పేర్కొన్నారు. అఖండ గోదావరి ప్రాజెక్టును కూడా చేపడుతున్నట్లు తెలిపారు.

రాష్ట్రంలో పర్యాటక ప్రాజెక్టులకు అత్యంత వేగంగా అనుమతులు మంజూరు చేస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. "అనుమతుల కోసం ఒక్క గంట కూడా వృథా కానివ్వం. రియల్ టైంలో అనుమతులు ఇచ్చేందుకు 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానాన్ని అమలు చేస్తున్నాం. మా ప్రభుత్వంలో అవినీతికి తావులేదు, కేవలం పారదర్శకత, జవాబుదారీతనం మాత్రమే ఉంటాయి,"



అని ఆయన స్పష్టం చేశారు. పర్యాటక ప్రాజెక్టులకు విద్యుత్ సబ్సిడీలతో పాటు అనేక ప్రోత్సాహకాలు అందిస్తామని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో 3 వేల హోటల్ గదులు ఉండగా, రాబోయే నాలుగేళ్లలో ఈ సంఖ్యను 15 వేలకు పెంచడమే లక్ష్యమని ఆయన వెల్లడించారు. ఎంఎస్ఎంఈ ప్రాజెక్టులకు మరిన్ని ప్రోత్సాహకాలు ఇస్తామన్నారు.

**టూరిజం సలహాదారుగా బాబా రామ్‌దేవ్**

ఈ సందర్భంగా, రాష్ట్రంలో వెల్‌నెస్ టూరిజాన్ని ప్రోత్సహించేందుకు పర్యాటక సలహాదారుగా వ్యవహరించాలని బాబా రామ్‌దేవ్ ను చంద్రబాబు కోరారు. "యోగా ద్వారా ప్రజల్ని మీరు ఎలా ప్రభావితం చేశారో, అదే విధంగా ఏపీ పర్యాటక రంగానికి బ్రాండింగ్ చేసి పెట్టుబడులు తీసుకురావాలి" అని చంద్రబాబు పేర్కొన్నారు. మదనపల్లిలో ఏర్పాటు చేయబోయే వెల్‌నెస్ సెంటర్‌ను ప్రపంచ స్థాయి ప్రమాణాలతో తీర్చిదిద్దాలని కోరారు.మూడు దశాబ్దాల క్రితం తాను ఐటీ రంగాన్ని ప్రోత్సహించినప్పుడు ఎవరూ నమ్మలేదని, కానీ ఇప్పుడు దాని ఫలాలను తెలుగువారే ప్రపంచవ్యాప్తంగా అందుకుంటున్నారని చంద్రబాబు గుర్తుచేశారు. "అప్పుడు ప్రతి కుటుంబంలో ఒక ఐటీ నిపుణుడు ఉండాలని అన్నాను. ఇప్పుడు 'వన్ ఫ్యామిలీ, వన్ ఎంటర్‌ప్రెన్యూర్' అనే నినాదాన్ని ఇస్తున్నాను. ఈ లక్ష్యం కూడా త్వరలోనే నెరవేరుతుంది. ఏపీలో మీ పెట్టుబడి సురక్షితం. ఇదే సరైన సమయం, ఇప్పుడు కాకపోతే అవకాశం కోల్పోతారు" అంటూ పెట్టుబడిదారులకు పిలుపునిచ్చారు. త్వరలో అమరావతిలో క్వాంటం వ్యాలీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీని విస్తృతంగా అమలు చేస్తామన్నారు. ఆగస్టు 15 నాటికి ప్రభుత్వ పౌరసేవలన్నీ వాట్సాప్ ద్వారానే అందిస్తామని, ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం ఉండదని ఆయన హామీ ఇచ్చారు.

# ఏరోస్పేస్-డిఫెన్స్ పాలసీ 4.0 ప్రకటన

అమరావతి **జూన్ 27 ఆంధ్ర ప్రగతి**

ఏరోస్పేస్, రక్షణ రంగాల్లో ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అగ్రగామిగా నిలపాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు 'ఏపీ ఏరోస్పేస్–డిఫెన్స్ పాలసీ–4.0'ను ప్రకటించింది. 2025 నుంచి 2030 మధ్య కాలానికి వర్తించే ఈ సరికొత్త విధానం ద్వారా రాష్ట్ర పారిశ్రామిక రంగానికి కొత్త ఊపునివ్వాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ మేరకు పరిశ్రమలు, వాణిజ్య శాఖ కార్యదర్శి ఎన్. యువరాజ్ ఉత్తర్వులు జారీ చేశారు.

లక్ష కోట్ల పెట్టుబడులు, లక్ష ఉద్యోగాలే లక్ష్యం

ఈ కొత్త విధానం ద్వారా వచ్చే ఐదేళ్లలో రాష్ట్రానికి ఏకంగా రూ. లక్ష కోట్ల కొత్త పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ప్రభుత్వం నిర్దేశించుకుంది. దీని ద్వారా సుమారు లక్ష మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు స్పష్టం చేసింది. ఏరోస్పేస్, రక్షణ రంగాల్లోకి చిన్న, మధ్య తరహా పరిశ్రమలు (%మీావీజు%), స్టార్టప్‌లతో పాటు భారీ సంస్థలను కూడా ప్రోత్సహించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

హబ్ అండ్ స్పోక్ మోడల్‌లో పార్కులు

పెట్టుబడులను ఆకర్షించేందుకు రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల ఏరోస్పేస్, రక్షణ రంగ క్లస్టర్‌లను ఏర్పాటు చేయనుంది. ఇందుకోసం ఇప్పటికే 23 వేల ఎకరాల భూమిని గుర్తించినట్లు ప్రభుత్వం వెల్లడించింది. "హబ్ అండ్ స్పోక్" నమూనాలో ప్రత్యేకంగా ఎంఎస్ఎంఈ పార్కులను అభివృద్ధి చేయనున్నారు. ఏపీఐఐసీ నోడల్ ఏజెన్సీగా వ్యవహరించి ఈ పార్కులను అభివృద్ధి చేస్తుంది. ఈ పార్కుల్లో పెట్టుబడులు పెట్టే సంస్థలకు అవసరమైన అప్రోచ్ రోడ్లు, నిరంతర విద్యుత్, నీటి సరఫరా వంటి మౌలిక వసతులను ప్రభుత్వమే కల్పించనుంది. ఈ పార్కుల ఏర్పాటుకు ప్రభుత్వ, ప్రైవేటు భూములను వినియోగించుకోవడానికి అనుమతినిచ్చింది.

పెట్టుబడిదారులకు ప్రత్యేక ప్రోత్సాహకాలు

రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చే సంస్థలకు ఎలాంటి జాప్యం లేకుండా వేగంగా అనుమతులు ఇచ్చేందుకు "సింగిల్ డెస్క్ అప్రూవల్" విధానాన్ని అమలు చేయనున్నట్లు ప్రభుత్వం తెలిపింది. అంతేకాకుండా, పెట్టుబడిదారులను ఆకర్షించేందుకు ప్రత్యేక ప్రోత్సాహకాలు, రాయితీలు కూడా ఇవ్వనున్నట్లు పాలసీలో స్పష్టంగా పేర్కొంది. ఈ ఉత్తర్వులు జారీ చేసిన తేదీ నుంచి ఐదేళ్ల పాటు లేదా కొత్త విధానం ప్రకటించే వరకు ఈ పాలసీ అమల్లో ఉంటుందని, ఇప్పటికే మంజూరు చేసిన ప్రయోజనాలను తగ్గించేది లేదని ప్రభుత్వం హామీ ఇచ్చింది.

# పివి సంస్కరణలే దేశాన్ని బలోపేతం చేశాయి

హైదరాబాద్ **జూన్ 27 ఆంధ్ర ప్రగతి**

మాజీ ప్రధానమంత్రి, బహుభాషా కోవిదుడు, రచయిత, ఆర్థిక సంస్కరణల పితామహుడు, భారతరత్న పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా ఆయనను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్మరించు కున్నారు. ప్రధానిగా విప్లవాత్మక సంస్కరణలు తీసుకువచ్చి దేశాన్ని ప్రగతి పథంలో నడిపించ దంలోనూ, అన్ని రంగాల్లో ఆర్థిక సంస్కరణలతో దేశ ప్రగతిని పరుగులు పెట్టించిన ఘనత పీవీ నరసింహారావుకు దక్కుతుందని ముఖ్యమంత్రి కొనియాడారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. నాడు పీవీ చేపట్టిన ఆర్థిక సంస్కరణలే నేడు భారత్ 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదిగేందుకు దోహదపడుతున్నాయని ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి కొనియాడారు. విద్యా వ్యవస్థలో వినూత్న విధానాలు ప్రవేశ పెట్టారని, నవోదయ విద్యాలయాలు పీవీ ¬యాంలోనే ఏర్పాటు చేశారని గుర్తుచేసుకున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిగా సర్వేల్ రెసిడెన్షియల్ స్కూల్ నెలకొల్పి గురుకుల విద్యకు తొలి అడుగులు వేశారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. ÷ఖవీ స్ఫూర్తితోనే రాష్ట్ర విద్యా వ్యవస్థలో సమూల ప్రక్షాళనకు శ్రీకారం చుట్టామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడించారు. రాష్ట్రంలో గురుకుల పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేయడంతో పాటు, ప్రతి నియోజకవర్గంలో అంతర్జాతీయ విద్య ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణానికి ప్రజా ప్రభుత్వం సంకల్పించిందని వ్యాఖ్యానించారు. అన్ని వర్గాల విద్యార్థులకు నాణ్యమైన ఉచిత విద్య అందించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# భారత్‌తో భారీ వాణిజ్య ఒప్పందం

## నిన్ననే చైనాతో ఒప్పందంపై సంతకం చేశాం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వెల్లడి

వాషింగ్టన్, **జూన్ 27 ఆంధ్ర ప్రగతి**

భారత్‌తో త్వరలో అతిపెద్ద వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోనున్నట్టు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెల్లడించారు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక ఒప్పందం దిశగా జరుగుతున్న చర్చల్లో పురోగతి కనిపిస్తోందని తెలిపారు. గురువారం వైట్‌హౌజ్‌లో ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. "అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై ఎవరైనా ఆసక్తి చూపుతున్నారా? అని అడిగారు కదా! ప్రతి దేశం అమెరికాతో ఒప్పందం కుదుర్చుకోవాలని, భాగస్వామ్యం కావాలని కోరుకుంటోంది. ప్రభుత్వ యంత్రాంగం దీనిపై రాత్రింబవళ్లు పనిచేస్తోంది. ఒప్పందాలు కుదుర్చుకునే ప్రక్రియ కొనసాగిస్తోంది. కొన్ని గొప్ప ఒప్పందాలు జరగబోతున్నాయి. నిన్ననే చైనాతో ఒప్పందంపై సంతకం చేశాం. భారత్‌తోనూ త్వరలో ఒప్పందం చేసుకోబోతున్నాం. అది భారీ స్థాయిలో ఉండబోతోంది.." అని ట్రంప్ వెల్లడించారు. అలాగని అన్ని దేశాలతో ఒప్పందాలు కుదుర్చుకోబోమని చెప్పారు. కొందరికి ఒక లేఖ రాసి ధన్యవాదాలు చెబుతామని.. వారు 25శాతమో, 35శాతమో, 45శాతమో పన్ను కట్టాల్సి ఉంటుందని స్పష్టం చేస్తామని పేర్కొన్నారు. కానీ తమవాళ్లు ఇలా చేయాలని కోరుకోవడం లేదని, ఎక్కువ ఒప్పందాలు కుదుర్చుకోవాలని కోరుకుంటున్నారని వెల్లడించారు. అయితే చైనాతో ఒప్పందంలోని అంశాలేమీ ట్రంప్ వెల్లడించలేదు. మరోవైపు కొన్ని నియంత్రిత ఉత్పత్తులను అమెరికాకు ఎగుమతి చేసేందుకు అనుమతిస్తామని.. చైనాకు వ్యతిరేకంగా అమెరికా చేపట్టిన చర్యలను అమెరికా వెనక్కి తీసుకుంటుందని పేర్కొంటూ చైనా వాణిజ్యశాఖ శుక్రవారం ఒక ప్రకటన జారీ చేసింది. అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై చర్చించేందుకు



వాణిజ్య శాఖ ప్రత్యేక కార్యదర్శి రాజేశ్ అగర్వాల్ నేతృత్వంలోని భారత బృందం గురువారమే వాషింగ్టన్‌కు చేరుకుంది. ట్రంప్ సుంకాల ప్రకటన నేపథ్యంలో.. ద్వైపాక్షిక ఒప్పందంపై ఇరు దేశాల మధ్య కొన్ని నెలలుగా చర్చలు జరుగుతున్నాయి. సుంకాల అమలుకోసం పెట్టుకున్న గడువు జూలై 9వ తేదీ నాటికి ఒప్పందం కుదుర్చుకునే దిశగా అడుగులు పడుతున్నాయి. యాపిల్స్, నట్స్, కొన్ని రకాల జన్యుమార్పిడి వ్యవసాయ ఉత్పత్తులు, పాడి ఉత్పత్తులు, పలు రకాల పారిశ్రామిక ఉత్పత్తులు, ఎలక్ట్రిక్ వాహనాలు, మద్యం, పెట్రోలియం ఉత్పత్తులపై దిగుమతి సుంకాలు మినహాయించాలని అమెరికా కోరుతుంది. ఇందులో వ్యవసాయ, పాడి దిగుమతుల విషయంలో కస్టమ్స్ పన్నును మినహాయించే/ తగ్గించే అంశంలో పీటముడి పడుతోంది. అలా చేస్తే భారత రైతులపై ప్రభావం పడుతుందన్న ఆందోళన ఉంది. ఇక జౌళి ఉత్పత్తులు, వస్త్రాలు, ఆభరణాలు, రత్నాలు, తోలు, ప్లాస్టిక్ ఉత్పత్తులు, రసాయనాలు, నూనె గింజలు, రొయ్యలు, ద్రాక్ష, అరటి వంటివాటిపై దిగుమతి సుంకాలు మినహాయించాలని/తగ్గించాలని అమెరికాను భారత్ కోరుతోంది.వీసాల మంజూరు విషయంలో అమెరికా కొత్త నిబంధనలు, మార్గదర్శకాలపై భారత్ స్పందించింది. భారతీయుల వీసా దరఖాస్తులను మెరిట్ ఆధారంగా పరిగణించాలని విదేశాంగ శాఖ అ?ధికార ప్రతినిధి జైశ్వాల్ కోరారు. భారతీయ పౌరుల చట్టబద్ధమైన హక్కులను కాపాడేందుకు కాన్సులర్ సేవలకు సంబంధించిన అన్ని విషయాల్లో అమెరికాతో భారత్ నిరంతరం టచ్‌లో ఉంటుందని పేర్కొన్నారు. ఇక నుంచి తమ దేశ వీసాకు దరఖాస్తు చేసే వారందరూ గత ఐదేళ్లలో వినియోగించిన అన్ని సోషల్ మీడియా ఖాతాల యూజర్ నేమ్‌లు లేదా హ్యాండిల్స్ వివరాలను డీఎస్–160 ఫామ్‌లో వెల్లడించాలని భారత్‌లోని అమెరికా ఎంబసీ గురువారం ఓ ప్రకటనలో స్పష్టం చేసిన విషయం తెలిసిందే. లేదంటే అప్లికేషన్ తిరస్కరణకు గురయ్యే అవకాశంతో పాటు భవిష్యత్తులో వీసా పొందేందుకు అనర్హులవుతారని హెచ్చరించింది. మరోవైపు వలసదారులకు యూఎస్ సిటిజన్‌షిప్ అండ్ ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్ (యూఎస్‌సీఐఎస్) గట్టి హెచ్చరికలు చేసింది. ఎవరైనా తమ దేశ చట్టాలను ఉల్లంఘిస్తే తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని, వారి గ్రీన్‌కార్డులు, వీసాలను రద్దు చేస్తామని స్పష్టం చేసింది. ఈ మేరకు తాజాగా 'ఎక్స్'లో పోస్టు చేసింది. ఉగ్రవాదానికి మద్దతు పలకడం, ప్రోత్సహించడం వంటి తీవ్ర నేరాల్లో దోషులుగా తేలినవారి గ్రీన్‌కార్డులు, వీసాలను రద్దు చేస్తామని పేర్కొంది. అమెరికాలో నివసించడం షరతులతో కూడిన ప్రత్యేక సౌకర్యం మాత్రమేనని, హామీ ఇవ్వబడిన హక్కు కాదని స్పష్టం చేసింది. హింసను ప్రోత్సహించినా, ఉగ్ర కార్యకలాపాలకు మద్దతు పలికినా.. అమెరికాలో నివసించేందుకు అనర్హులవుతారని పేర్కొంది.

# తొందరపాటు చర్యలొద్దు..

## ● సింగయ్య మృతి కేసులో మాజీ సీఎం జగన్‌కు తాత్కాలిక ఊరట

అమరావతి**జూన్ 27 ఆంధ్ర ప్రగతి**

పల్నాడు జిల్లా రెంటపాళ్ల గ్రామంలో సింగయ్య అనే వ్యక్తి మృతి చెందిన ఘటనలో మాజీ సీఎం వైఎస్ జగన్‌కు ఏపీ హైకోర్టులో తాత్కాలిక ఊరట లభించింది. ఈ కేసుకు సంబంధించి దాఖలైన క్వాష్ పిటిషన్లపై విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం, నిందితులపై ఎలాంటి తొందరపాటు చర్యలు తీసుకోవద్దని పోలీసులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. అనంతరం తదుపరి విచారణను జులై 1వ తేదీకి వాయిదా వేసింది.పల్నాడు జిల్లా పర్యటన సందర్భంగా సింగయ్య మృతికి వైఎస్ జగనే కారణమంటూ పోలీసులు ఆయనపై కేసు నమోదు చేశారు. ఈ ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలని కోరుతూ జగన్ హైకోర్టును ఆశ్రయించారు. బుధవారం లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేయగా, ధర్మాసనం శుక్రవారం విచారణ చేపట్టింది. ఈ కేసులో నిందితులుగా ఉన్నవారు క్వాష్ పిటిషన్లు దాఖలు చేసినందున, వారిపై దూకుడుగా వ్యవహరించవద్దని పోలీసు శాఖకు న్యాయమూర్తి సూచించారు.ఈ కేసులో జగన్‌తో పాటు ఆయన కారు డ్రైవర్ రమణారెడ్డి, వ్యక్తిగత సహాయకుడు నాగేశ్వర్ రెడ్డి, వైసీపీ నేతలు వైవీ సుబ్బారెడ్డి, పేర్ని నాని, విడదల రజనిలను కూడా పోలీసులు నిందితులుగా చేర్చారు. వారంతా కూడా తమపై నమోదైన కేసులను కొట్టివేయాలని కోరుతూ హైకోర్టులో వేర్వేరుగా క్వాష్ పిటిషన్లు దాఖలు చేశారు. ఈ పిటిషన్లన్నింటిపై కలిపి న్యాయస్థానం విచారణ జరుపుతోంది.కాగా, జగన్ ప్రచార వాహనం కింద పడటం వల్లే సింగయ్య మృతి చెందాడని చెప్పడానికి స్పష్టమైన వీడియో ఫుటేజ్ అందుబాటులో ఉందని గుంటూరు ఎస్పీ సతీశ్ కుమార్ గతంలో వెల్లడించారు. సంఘటనా స్థలంలోని సీసీటీవీ ఫుటేజ్, డ్రోన్ దృశ్యాలు, స్థానికులు తీసిన వీడియోలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే జగన్‌పై కేసు నమోదు చేసినట్లు ఆయన స్పష్టం చేశారు.

# కర్నూలు జిల్లాలో రిలయన్స్ భారీ ప్లాంట్..

ఈ నెల 19వ తేదీన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి (ఎస్ఐపీబీ) సమావేశంలో ఈ ప్రతిపాదనకు ఆమోదం లభించినట్లు తెలుస్తోంది.ఈ పరిశ్రమను కర్నూలు సమీపంలోని ఓర్వకల్లు వద్ద ఉన్న ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలిక సదుపాయాల కల్పన సంస్థ (ఏపీఐఐసీ)కు చెందిన ల్యాండ్ బ్యాంక్‌లో ఏర్పాటు చేయనున్నారు. ఇందుకోసం ఎకరా రూ.30 లక్షల చొప్పున మొత్తం 80 ఎకరాల భూమిని రిలయన్స్ సంస్థకు ప్రభుత్వం కేటాయించింది. అంతేకాకుండా, రాష్ట్ర ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ 4.0 ప్రకారం అవసరమైన ప్రోత్సాహకాలను కూడా అందజేయనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది.ఈ పరిశ్రమ ఏర్పాటు వల్ల స్థానికంగా సుమారు 1200 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ప్రభుత్వం తన ఉత్తర్వుల్లో పేర్కొంది. రాబోయే ఏడాది డిసెంబర్ నెలకల్లా ఈ ప్లాంట్‌లో ఉత్పత్తి కార్యకలాపాలు ప్రారంభించాలని రిలయన్స్ సంస్థను ప్రభుత్వం ఆదేశించింది. ఈ మేరకు తదుపరి చర్యలు తీసుకోవాల్సిందిగా ఏపీఐఐసీ ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్‌కు పరిశ్రమలు, వాణిజ్య విభాగం కార్యదర్శి చిరంజీవి చౌదరి ఆదేశాలు జారీ చేశారు. ఈ పరిణామం రాయలసీమ ప్రాంత పారిశ్రామిక ప్రగతికి దోహదపడుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# తిరుమల కల్తీ లడ్డూ కేసు... సుప్రీంకోర్టుకుసిట్ నివేదిక

ఈ కేసు దర్యాప్తులో ఇప్పటివరకు సాధించిన పురోగతిని, నిందితులు వివిధ న్యాయస్థానాలలో దాఖలు చేసిన పిటిషన్ల వివరాలను సిట్ తన నివేదికలో సమగ్రంగా పొందుపరిచినట్లు తెలుస్తోంది. కేసు విచారణ సజావుగా సాగకుండా నిందితులు సృష్టిస్తున్న అడ్డంకుల గురించి కూడా న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లినట్టు సమాచారం. దర్యాప్తు ప్రక్రియను అడ్డుకునేందుకు నిందితులు ప్రయత్నిస్తున్నారని సిట్ తన నివేదికలో పేర్కొన్నట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి.అంతేకాకుండా, ఈ కేసులో మరిన్ని తీవ్రమైన ఆరోపణలను కూడా సిట్ తన నివేదికలో ప్రస్తావించినట్లు తెలుస్తోంది. నిందితులు సాక్షులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, వారిని బెదిరింపులకు పాల్పడుతున్నారని సిట్ పేర్కొన్నట్టు సమాచారం. ఈ అంశాలను తీవ్రంగా పరిగణించిన దర్యాప్తు బృందం, వాటిని నివేదికలో పొందుపరిచి సుప్రీంకోర్టుకు తెలియజేసింది. సిట్ నివేదికతో ఈ కేసు విచారణ మరింత వేగవంతం అయ్యే అవకాశం ఉందని న్యాయ నిపుణులు భావిస్తున్నారు.

# హైదరాబాద్‌లో ఐఏఎంసీకి

## రూ.350 కోట్ల భూకేటాయింపు రద్దు

హైదరాబాద్‌లోని శేరిలింగంపల్లి మండలం రాయదుర్గంలో గల సర్వే నెంబరు 83/1లో 3.5 ఎకరాలకు పైగా భూమిని ఐఏఎంసీకి కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఐటీ కారిడార్‌లో ఉన్న ఈ భూమి విలువ సుమారు రూ. 350 కోట్లు ఉంటుందని అంచనా. అయితే, ప్రభుత్వ భూమిని ఒక ప్రైవేట్ సంస్థకు కేటాయించడం చట్టవిరుద్ధమని న్యాయవాది కె. రఘునాథ్‌రావు, వెంకటరామ్‌రెడ్డి వేర్వేరుగా హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యాలు దాఖలు చేశారు.జస్టిస్ కె. లక్ష్మణ్, జస్టిస్ కె. సుజనలతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్లపై విచారణ చేపట్టింది. న్యాయవాది రఘునాథ్‌రావు వాదనలు వినిపిస్తూ, సుప్రీంకోర్టు తీర్పులకు విరుద్ధంగా, నిబంధనలను అతిక్రమించి ప్రభుత్వం ఈ కేటాయింపులు జరిపిందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు.

మరోవైపు, ప్రభుత్వం తరపున అడ్వకేట్ జనరల్ (ఏజీ) వాదనలు వినిపించారు. హైదరాబాద్‌లో ఐఏఎంసీ ఏర్పాటు వల్ల అంతర్జాతీయ వాణిజ్య వివాదాల పరిష్కారం సులభతరం అవుతుందని తెలిపారు. న్యాయస్థానాల వెలుపల వివాదాలు పరిష్కారమవ్వాలని కోర్టులే ప్రోత్సహిస్తున్నాయని, దీనివల్ల న్యాయవ్యవస్థపై భారం కూడా తగ్గుతుందని ఆయన తెలిపారు.

ఇరుపక్షాల వాదనలు ఈ ఏడాది జనవరిలోనే ముగియడంతో, ధర్మాసనం తీర్పును రిజర్వ్‌లో ఉంచింది. తాజాగా శుక్రవారం తుది తీర్పును వెలువరిస్తూ, ఐఏఎంసీకి భూమిని కేటాయించడంతో పాటు, దాని ప్రస్తుత భవన నిర్వహణ కోసం జారీ చేసిన జీఓలను సైతం పూర్తిగా కొట్టివేస్తున్నట్లు స్పష్టం చేసింది. ఈ తీర్పుతో ఐఏఎంసీకి రాష్ట్ర ప్రభుత్వం చేసిన భూ కేటాయింపులు రద్దయ్యాయి.

# ఏపీ ఎంపీల్లో ప్రశ్నించే మగాడే లేడు

## పోలవరం ఎత్తు తగ్గించి నిర్వీర్యం చేస్తున్నారు

## పీసీపీ చీఫ్ షర్మిల ఘాటు విమర్శలు

ఏలూరు, **జూన్ 27 ఆంధ్ర ప్రగతి**




పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గించి నిర్వీర్యం చేస్తున్నారని పీసీసీ అధ్యక్షురాలు షర్మిల ఆరోపించారు. శుక్రవారం ఏలూరులో మీడియాతో మాట్లాడుతూ.. ప్రాజెక్టు ఎత్తును 45 నుంచి 41 మీటర్లకు తగ్గిస్తుంటే టీడీపీ, వైసీపీ, జనసేన, బీజేపీ ఎంపీల్లో ప్రశ్నించే ఒక్క మగాడు కూడా లేరని ఘాటుగా వ్యాఖ్యానించారు. బనకచర్లపై రాష్ట్ర ప్రయోజనాలే తమ స్టాండ్ అని, అన్ని పార్టీలతో కలసి నీటి హక్కుల కోసం పోరాడతామని చెప్పారు.కాంగ్రెస్ ఒక మహాసముద్రం, పిల్ల కాలువలన్ని సముద్రంలోకి చేరాల్సిందేనని, వైసీపీకి కూడా ఇది వర్తిస్తుందని వ్యాఖ్యానించారు. ఆ తర్వాత షర్మిల రాజమహేంద్రవరంలో మీడియాతో మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌ల సపోర్టుతోనే కేంద్రంలో మోదీ ధీమాగా ఉన్నారని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ఇంకా బలపడకపోతే, రాహుల్ ప్రధాని కాకపోతే ఒక్క విభజన హామీ నెరవేరదన్నారు. సీతంపేటల రాజీవ్‌గాంధీ పార్కులో దివంగత ప్రధాని ఇందిరా గాంధీ విగ్రహాన్ని షర్మిల ఆవిష్కరించారు.

# దారి తప్పిన బాల్యం..



## చిన్ని చేతుల్లో స్మార్ట్‌ఫోన్- ఆలోచనల్లో ఆందోళన.
## పిల్లల్లో నానాటికి పెరిగిపోతున్న నేర పూరిత స్వభావం.
## చిన్నతనంలోనే వ్యసనాలకు బానిసలైతే భవిష్యత్తు ఏమవుతుంది.?

## ఎవరిది తప్పు..?



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా జూన్ 27:**
ఇటీవల జరిగిన కొన్ని సంఘటనలు మనల్ని తీవ్ర ఆవేదనలో ముంచుతున్నాయి. ఫోన్ ఇవ్వలేదని, మొబైల్ లో గేమ్ ఆడనివ్వలేదని 12, 14, సంవత్సరాల పిల్లలు ప్రాణాలు తీసుకోవడం, తన ప్రేమను అడ్డు వస్తుందని పదవ తరగతి బాలిక వాళ్ల తల్లిని చంపడం , వంటివి ఎన్నో సంఘటనలు నిత్యం నేటి సమాజంలో జరుగుతున్నాయి, వీటిని మనం ఎప్పుడైనా ఊహించమా? ఒక్కసారి ఆలోచించండి %-% ఏ వయసులో జీవితం ప్రారంభించాలో ఆ వయసులోనే జీవితం ముగింపు చూపడం ఎలాంటి ప్రమాదకర పరిస్థితికి సంకేతం.?దీనికి బాధ్యులెవరు
పిల్లలను చిన్నతనం నుండి పద్ధతిగా పెంచకుండా విలువలు నేర్పకుండా మంచి చెడు చెప్పకుండా పెంచితే వారు పెద్దవాళ్ళు అయ్యాక దాని పర్యవసానలు చాలా ప్రమాదకరంగా ఉంటాయి అవి కుటుంబం మీదే కాకుండా సమాజం మీద కూడా చెడు ప్రభావాన్ని చూపిస్తాయి.
ఒకప్పుడు అమ్మ చందమామను చూపిస్తూ అన్నం తినిపించేది ఇప్పుడు మొబైల్ చూపిస్తూ తినిపిస్తుంది అదే వ్యసనంగా మారి పిల్లలలో మానసిక వైకల్యానికి దారి తీస్తుంది. తల్లిదండ్రులు తమ ప్రశాంతత కోసం పిల్లలకు మొబైల్ ఫోన్లు అలవాటు చేస్తే భవిష్యత్ లో ఎవ్వరికీ ప్రశాంతత లేకుండా చేస్తున్నారనేది నిజం,
దానితో పాటు నేడు పాఠశాల, కళాశాలల స్థాయిలోనే పిల్లలు మత్తు పదార్థాలకు బానిసలుగా మారి టీనేజ్ వయసు కూడా దాటకుముందే అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడడం , నేరస్తులుగా మారడం అనేది కూడా ఆందోళన కలిగించే అంశం.ఇది ప్రతీ ఇంట్లో, సమాజంలోనూ, దేశంలోని బలంగా చర్చించాల్సిన అంశం.

### బాల్యం భవిష్యత్తుకు పునాది.

బాల్యం అనేది ఒక వ్యక్తి జీవితానికి పునాది. అది బలంగా విలువలతో కూడి ఉంటేనే%ా% మనిషి మంచి జీవితాన్ని నిర్మించుకోగలడు కానీ అదే బాల్యం దారి తప్పితే%ా% జీవితం దిక్కుతెలియని దారిలో నడుస్తుంది. అదే కాకుండా కుటుంబం, సమాజం, దేశం కూడా దాని పర్యవసానాలు ఎదుర్కొంటుంది.
ఒకప్పుడు మట్టిలో ఆడిన బాల్యం%ా% ఇప్పుడు స్క్రీన్‌లోనే బంధించబడింది.
చెట్టు కింద కథలు విన్న ఆ రోజులు%ా% ఇప్పుడు ఆన్లైన్ ఆటలతో సాగిపోతోంది
స్నేహితులతో పెట్టిన ముచ్చట్లు నవ్వుకున్న రోజులు%-% ఇప్పుడు సోషల్ మీడియా మాయలో కనుమరువుతున్నాయి.
పిల్లలకు నీతి కథలు చెప్పేవారు కరువయ్యారు,
ఉమ్మడి కుటుంబాలు లేక పెద్ద వారి పర్యవేక్షణ లోపించి పిల్లలలో మానసిక వికాసాన్ని పెంపొందించే విధానం లోపించింది.

### నేటి బాల్యంలో కనిపిస్తున్న ప్రమాదకర ఛాయలు.

మొబైల్ స్క్రీన్ బానిసత్వం
ఒంటరితనం, మూడ్ స్వింగ్స్
మానసిక ఒత్తిడి, డిప్రెషన్
మత్తుపదార్థాల వ్యసనం
చిన్న వయసులో ఆత్మహత్యల యత్నాలు, నేర పూరిత స్వభావం.ఈ పరిస్థితులన్నీ మాటల్లో చెప్పదగ్గవే కాదు%ా% గణాంకాలు కూడా చెబుతున్నాయి.
గణాంకాల చెబుతున్న కటిన నిజాలు ఇటీవల ఒక సంస్థ లెక్కల ప్రకారం
12%-%17 ఏళ్ల వయసు పిల్లల్లో 26% మంది డిజిటల్ అడిక్షన్ బారినపడ్డారు.
వారిలో డిప్రెషన్ కేసులు కూడా 40% వరకు పెరిగాయి.
డబ్ల్యూహెచ్ఓ నివేదికల ప్రకారం
రోజుకి 2 గంటలకంటే ఎక్కువ స్క్రీన్ టైమ్ వల్ల పిల్లల్లో మానసిక స్థిరతపై తీవ్రమైన ప్రభావం పడుతోంది దీని వలన మానసిక కుంగుబాటు, ఒంటరితనం , ఆత్మహత్య అలోచనలు కలుగుతాయి.చైల్డ్ లైన్ నివేదిక ప్రకారం
బాలలపై వేధింపుల కేసులు 300% వరకు పెరిగాయి.యూ నే స్ ఫ్ లెక్కల ప్రకారం
భారతదేశంలో మత్తుపదార్థాల తొలిసారి వినియోగం వయస్సు సగటున 11.5 ఏళ్లు అంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు.

### ఈ పరిస్థితికి బాధ్యులెవరు?

**తల్లిదండ్రుల నిర్లక్ష్యం.**
పిల్లల్ని ఏడవకుండా ఉంచేందుకు ఫోన్ ఇవ్వడం
ప్రేమను పంచకుండా స్క్రీన్‌ని ప్రత్యామ్నాయంగా ఉపయోగించడంఎప్పుడూ బిజీగా ఉండి
వారితో రోజుకు కొంత సమయం కూడా
గడపకపోవడం, పిల్లలకు వ్యక్తిగత గదులు ఇచ్చి వాళ్ళు ఏం చేస్తున్నారు, ఎవరితో మాట్లాడుతున్నారు వంటివి పట్టించుకోవడం.

### విద్యా వ్యవస్థ వైఫల్యం.

మార్కులు , ర్యాంకుల మాత్రమే ప్రాధాన్యంగా నడిచే విద్యాసంస్థలు
ఆటలకు, భావోద్వేగాలకు, విలువలు నేర్పడానికి మొగ్గు చూపకపోవడం
విలువలతో కూడిన విద్యా బోధన లేకపోవడం.. విద్యాలయాల్లో పిల్లలు ఎం చేస్తున్నారు, చేడు అలవాట్లకు ఏమన్నా బానిసలుగా మారుతున్నారా అనే పరివేక్షణ లేకపోవడం

### సాంకేతికత దుర్వినియోగం.

హింసాత్మక, అసభ్య కంటెంట్ సులభంగా అందుబాటులో ఉండటం, ప్రతి ఇంట్లో ఇంటర్ నెట్ అందుబాటులోకి రావడం, పిల్లలు ఎం చేస్తున్నారు, ఏం చూస్తున్నారో తల్లిదండ్రులు పట్టించుకోవడం వల్ల వారికి స్వేచ్ఛ పెరగడంగేమ్స్, రీళ్లు మానసికంగా కలుషితపరచడం

### సమాజపు మౌనం.

పిల్లల ఆటలకు స్థలాల లేమి
మితిమీరిన పోటీ వాతావరణం
పిల్లల ప్రవర్తనను గమనించకుండా పెద్దలు తమ జీవితాల్లోనే బిజీగా గడపడం, పిల్లలతో సమయం గడపకపోవడంవంటివి ఇలాంటి దుష్పరిణామాల కు కారణంగా ఉన్నాయి.ఇప్పుడు మేల్కొకపోతే భారీమూల్యం తప్పదు.

## తల్లిదండ్రులు ఆలోచించాలి.



పిల్లులు మొబైల్ చూసే స్క్రీన్ టైమ్‌పై పరిమితి విధించాలి
పిల్లలతో రోజూ కనీసం 1 గంట కలసి గడపాలి
ప్రేమతో కూడిన సంభాషణలు, విలువల బోధన అవసరం
ప్రకృతి, పుస్తకాలు, ఆటలవైపు వారిని ప్రోత్సహించాలి
విద్యా వ్యవస్థలలో మార్పు రావాలి.
సృజనాత్మకతకు ప్రాధాన్యం ఇవ్వాలి
విలువల బోధనను పాఠ్యాంశాల్లో భాగం చేయాలి
ఆటలు తప్పనిసరి భాగంగా ఉండాలి
పిల్లల మనోభావాలను గుర్తించి ఆ దిశగా విద్యార్థులను ప్రోత్సహించాలి

## ప్రభుత్వం, పాలకుల బాధ్యత.

హానికర కంటెంట్‌పై నియంత్రణ విధించాలి
స్క్రీన్ టైమ్ నియంత్రణ విధానాలు పెట్టాలి
గ్రామీణ, పట్టణ పాఠశాలల్లో మానసిక ఆరోగ్య సలహాలు (కౌన్సిలింగ్) అందుబాటులోకి తేవాలి
సమాజం %ఠ% స్వచ్ఛంద సంస్థల పాత్ర.
కథా వేదికలు, ఆటల పండుగలు నిర్వహించాలి
పల్లెల్లో పిల్లల క్లబ్‌లు, కథా వనాలు, గ్రంథాలయాలు ఏర్పాటుచేయాలి
మానవతా సంస్థల ద్వారా చైతన్య కార్యక్రమాలు జరగాలి.నేర రహిత సమాజాన్ని నిర్మించాలంటే చిన్నతనం నుండే పిల్లలకు విలువలు, సంస్కారం తో కూడిన నడవడినకు అలవాటు చేయాలి.బాల్యం మొగ్గ లాంటింది. దానిని ఎలా పెంచుతామో%ా% అలాగే అది వికసిస్తుంది.ప్రేమతో, సహనంతో, మంచి విలువలతో బాల్యాన్ని బలంగా తీర్చిదిద్దితే%ా% రేపటి సమాజం కూడా బాగుంటుంది.తిరిగి రానిది ఎంతో మధురమైనది బాల్యం దానిని వ్యసనాలకు బానిసలు మార్చుకొని భవిష్యత్తును అంధకారంగా మార్చుకోకండి
నేటి బాలలే రేపటి దేశ భవిషత్తు అలాంటి భవిష్యత్తును కాపాడుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులతో పాటు సమాజంలో ప్రతి ఒక్కరికీ, వ్యవస్థలకు వుంది.బాల్యాన్ని జ్ఞాపకంగా మార్చుకోండి గాయంగా కాదు.

---

# లక్ష 50 వేలసీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పంపిణీ చేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 27:**పేద ప్రజలు ఆపదలో ఉంటే 'నేనున్నాను' అని ఆదుకోవడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంచి మనసుకు నిదర్శనమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ అన్నారు. మంత్రి ఫరూక్ క్యాంపు కార్యాలయంలో నందు నంద్యాల మండలం పెద్ద కొట్టాల గ్రామానికి చెందిన శీలం నిర్మల కు (రూ..1,50,000) లక్ష 50 వేల రూపాయలు గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పంపిణీ చేయడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ఎక్కువ ఆక్సిడెంట్స్ మరియు అనారోగ్య కారణాల వల్ల వచ్చే వారికి ఆరోగ్యం విషయంలో అజాగ్రత్త వహించకుండా జాగ్రత్తలు వహించాలని ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పేద ప్రజలు ఏదైనా ప్రమాదంలో ప్రాణాపాయ స్థితిలో ఉన్నా, లేదా ఆరోగ్య పరంగా ప్రాణాల మీదకు వచ్చినప్పుడు అత్యవసరంగా ఆపరేషన్లకు కావల్సిన డబ్బులు లేకపోవడం, వారి స్థోమతకు మించి ఖర్చు చేయాల్సి వచ్చినప్పుడు మంత్రి ఫరూక్ కి విన్నవించుకున్న సందర్భంలో వారి ఆవేదన విని, అప్పటికప్పుడు దగ్గరుండి సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేయించారన్నారు. అలా పేదవారి ఆపరేషన్ల ఖర్చుకు సంబంధించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి పెద్ద కొట్టాల గ్రామానికి చెందిన శీలం నిర్మల కు (రూ..1,50,000) లక్ష 50 వేల రూపాయలు గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ గారు క్యాంపు కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో పెద్ద కొట్టాల గ్రామ టిడిపి సీనియర్ నాయకులు కొట్టాల శివ నాగిరెడ్డి , ప్రేమ్ నాథ్ రెడ్డి , రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# మోడీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలి.

## జులై 8వ తేదీ సిపిఐ పట్టణ మహాసభలను జయప్రదం చేయండి.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 27:**
సిపిఐ పట్టణ మహాసభలు జులై 8 వ తారీఖున రామకృష్ణ డిగ్రీ కళాశాల వద్ద ఉన్న వివేకానంద ఆడిటోరియం లో జరుగు పట్టణ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్ సిపిఐ పట్టణ కార్యదర్శి కే ప్రసాద్. ఏఐఎస్ఎఫ్ జాతీయ మాజీ అధ్యక్షులు పి. మురళీధర్. ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి నాగరాముడు. అన్నారు. సిపిఐ సంజీనగర్ గేట్ శాఖ మహాసభ సిపిఐ శాఖ కార్యదర్శి దానం అధ్యక్షత నిర్వహించారు.
ఈ సందర్భంగా పై నాయకులు మాట్లాడుతూ..
కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 11 సంవత్సరాల అధికారంలోకి వచ్చిన తర్వాత నల్లధనాన్ని మొత్తాన్ని తీసుకొస్తానని చెప్పి, నల్లధనాన్ని మొత్తం పెట్టుబడిదారీ వ్యవస్థకు తరలించిన ఘనుడు మోడీ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. నరేంద్ర మోడీ అధికారం చేపట్టిన తర్వాత ప్రజా కార్మిక రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేశారని ఆగ్రహం వ్యక్తం చేస్తూ యువతకు రెండు కోట్ల ఉద్యోగాల అవకాశాలు కల్పిస్తానని నిరుద్యోగ యువతను నరేంద్ర మోడీ మోసం చేశారని కార్మిక హక్కులను కాలరాస్తూ కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసి నాలుగు కోడ్లగా తీసుకురావాలని ప్రయత్నిస్తున్నారని అన్నారు కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కార్పొరేట్ పెట్టుబడిదారులకు దాసోహం అనేలా కార్మిక చట్టాలలో మార్పు చేయడానికి చూస్తుందని వాటిని కార్మిక సంఘాలన్నీ మరో విప్లవాతకమైన పోరాటానికి సిద్ధమై ప్రతిఘటించాలని కోరారు. దేశంలోరైతులకు గిటుబాటు ధరలు కల్పించకుండ రైతుల నడ్డి విరుస్తున్నారని రైతులు




అప్పుల పాలై ఆత్మహత్యలకు పాల్పడుతున్న కేంద్ర ప్రభుత్వానికి చీమకుట్టినట్టైనా లేదని నిత్యవసర ధరలు ఆకాశాన్ని అంటుతున్న అదుపు చేయడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని నరేంద్ర మోడీ దేశాన్ని కార్పొరేట్ సంస్థలకు దోచుపెడుతున్నాడని . గత ఎన్నికల ముందు నరేంద్ర మోడీ రైతుల వద్దకు వచ్చి ధర్నా చేస్తుంటే రైతులకు సమస్యల పరిష్కరిస్తానని హామీ ఇచ్చి క్షమాపణలు చెప్పి తీరా ఎన్నికల్లో గెలిచిన తర్వాత రైతులను నట్టేట ముంచాడని.కేంద్ర ప్రభుత్వం పూర్తిగా అన్ని రంగాలలో విఫలమైందని .నరేంద్ర మోడీ నియంతృత్వ విధానాలను అవలంబిస్తున్నారని నియంతృత్వ విధానాలను ప్రతి ఒక్కరూ తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. నరేంద్ర మోడీ మతోన్మాదాన్ని పెంచి పోషిస్తున్నారని వామపక్ష పార్టీలు అధికారంలోకి వస్తేనే మోడీ నియంతృత్వ విధానాలకు సమాధి పలికినట్లు అవుతుందని అన్నారు. రాష్ట్రంలోనే 26 జిల్లాలలో మహాసభలు పూర్తి అయిన తర్వాత ఆగస్టు 23, 24, 25, తేదీలలో ఒంగోలు నగరంలో రాష్ట్ర మహాసభలు జరగబోతున్నాయని, దేశంలోని అన్ని రాష్ట్రాల మహాసభలు పూర్తి అయిన తర్వాత సెప్టెంబర్ నెలలో చండీఘర్ లో జాతీయ మహాసభలు జరగబోతున్నాయని భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాలు




పూర్తిచేసుకున్న ఈ సంవత్సరంలో పార్టీ మహాసభలు జరుపుకోవడం ఎంతో ప్రాధాన్యత సంతరించుకుందని వారు అన్నారు. భారతదేశ వ్యాప్తంగా ప్రతి మూడేళ్లకు ఒకసారి కమ్యూనిస్టు పార్టీ మహాసభలు నిర్వహించుకోవడం జరుగుతుందని అన్నారు. దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం మతాల మధ్య చిచ్చులు పెడుతూ మత విద్వేషాలను రగిలిస్తుందని వారు మండిపడ్డారు. నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ కార్మికులను రైతులను యువతను మోసం చేస్తూనే వస్తున్నాడని కార్మికులకు వ్యతిరేకంగా నాలుగు లేబర్ కోడ్లను అమలు జరిపేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతుందని, కార్మిక సంఘాలన్నీ ముక్తకంఠంతో ఖండించాలని అన్నారు.ఈ శాఖ మహాసభలో ఏఐటీయూసీ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు భూమని శ్రీనివాసులు డి శ్రీనివాసులు పాల్గొన్నారు. అనంతరం సంజీవనగర్ గేట్ సిపిఐ నూతన శాఖను 11 మంది సభ్యులతో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది శాఖ కార్యదర్శిగా సిద్ధిక్ సహాయ కార్యదర్శులుగా దానం. నాగార్జున లను ఎన్నుకోవడం జరిగింది.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



## స్నేహ ఓల్డ్ ఏజ్ హోమ్ లో
# వృద్ధులకు టీబి పరీక్షలు.




**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 27:**ఇంటెన్సిఫైడ్ టీబీ ముక్త్ భారత్ అభియాన్ ప్రోగ్రామ్ లో భాగంగా శుక్రవారం నాడు స్నేహ ఓల్టేజ్ హోమ్ లో అక్కడ ఉన్న 78 మంది వృద్ధులకు టీబీ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎం ఓ టి సి డా"వినయ్ మరియు వారి సిబ్బంది పాల్గొనడం జరిగింది. డిస్టిక్ లెప్రసీ, ఎయిడ్స్ అండ్ టీవీ ఆఫీసర్ శ్రీమతి డాక్టర్ శారద బాయి మరియు యం వో డి టి సి డా" పీటర్ వసంత్ కుమార్ పర్యవేక్షించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా క్షయ నివారణాధికారి టీబీ గురించి అవగాహన కల్పిస్తూ, జిల్లాలోని అన్నీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఉన్న ప్రతీ ఆయుష్మాన్ ఆరోగ్యకేంద్రాల్లో సంచార చికిత్స క్యాంపులు జరిగే రోజుల్లో ఈ వ్యాధి బారిన పడే 8 గ్రూప్స్ చెందిన ప్రజలకు క్షయ స్క్రీనింగ్ మరియు పరీక్షలు నిర్వహించడం జరుగుతుంది. ఈ స్క్రీనింగ్ ప్రోగ్రామ్ కు ప్రజలందరూ సహకరించాలని కోరడమైనది.

# సర్వ నరసింహస్వామి దేవాలయం అభివృద్ధి కి కృషిచేస్తా..!

**ఆగిన పనులను పరిశీలించిన ఫారెస్ట్ అధికారులు,అర్ అండ్ బి అధికారులు, - బిజెపి జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు.**

**ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకొని వెళతాను. - శ్రీ కృష్ణ దేవరాయలు హయంలో నిర్మించిన దేవాలయం.**





**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 27:**

నంద్యాల ,గిద్దలూరు కు వెళ్ళే రహదారిలో ఉన్న సర్వ నరసింహస్వామి దేవాలయం అభివృద్ధి కి కృషిచేస్తా అని నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు పేర్కొన్నారు.శుక్రవారం ఆయనతో పాటు అర్ అండ్ బి అధికారి సుబ్బారాయుడు,ఫారెస్ట్ అధికారులతో కలిసి మద్యలో ఆగిన పనులను పరిశీలించారు.అంతకు ముందు సర్వ నరసింహస్వామి వారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా అభిరుచి మధు మాట్లాడుతూ నంద్యాల,గిద్దలూరు కు వెళ్ళే మార్గంలో ఉండే సర్వ నరసింహస్వామి దేవాలయం అభివృద్ధి కృషి చేస్తానని అన్నారు.ఈ దేవాలయం శ్రీ కృష్ణ దేవరాయలు హయంలో నిర్మించిన దేవాలయం అని అన్నారు.పూర్వకాలంలో ఈ దేవాలయంలో నిత్యం పూజలు,అన్నదానాలు జరిగేవని పెద్దలు చెప్పేవారన్నారు.సర్వ నరసింహ స్వామి కృపా కటాక్షలతో ఎందరో కుటుంబాలు ఆనందంగా జీవనం సాగించారని అన్నారు.కాలక్రమేనా దేవాలయం అభివృద్ధి నోచుకోలేకపోయిందన్నారు. వైసిపి ప్రభుత్వం లో దేవాలయం అభివృద్ధికి నిధులు మంజూరయ్యాయని అన్నారు.అప్పట్లో కాసింత పనులు మొదలు పెట్టారు కానీ మధ్యలోనే పనులు నిలిపివేశారన్నారు.సరైన సౌకర్యాలు లేకపోవడం,భక్తులు వచ్చిన పార్కింగ్,బోజన వసతి లేకపోవడంతో భక్తులు అరకొరగా రావడంతో దేవాలయం గర్భగుడి ఒకవైపు ప్రమాద పరిస్తితికి చేరుకుందని అన్నారు.నంద్యాల నుంచి కానీ గిద్దలూరు వైపు నుంచి కానీ వచ్చే భక్తులు తప్పని సరిగా ఇక్కడ కొబ్బరికాయ కొట్టి దేవుడికి నమస్కారం చేస్తారన్నారు.దేవాలయం అభివృద్ధి మద్యలోనే ఆగిపోవడంతో అధికారులతో కలిసి పరిశీలించడం జరిగిందని అన్నారు.వర్షాకాలం వచ్చిందంటే ఈ దేవాలయం పరిసరాల్లో వజ్రాల కోసం దూర ప్రాంతాలనుంచి ప్రజలు వస్తారని అన్నారు.దేవాలయంలో అలనాటి శిల్పకళా నైపుణ్యం నేటికీ చెక్కు చెదరలేదన్నారు.దేవాలయం అభివృద్ధి చేయడానికి కొన్ని సమస్యలు గుర్తించాననీ అన్నారు.దేవాలయం అభివృద్ధి కోసం ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకొని వెళతానని అన్నారు.హిందూ దేవాలయాలు అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని అన్నారు.

# జిల్లా సమాచార శాఖ అధికారి
# పురుషోత్తమా చార్యులు ను కలిసిన ఐరా ప్రతినిధులు.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 27:**

నంద్యాల జిల్లాలో ఇటీవల నూతనంగా నియామకమైన జిల్లా సమాచార శాఖ అధికారి (డిపిఆర్ఓ) పురుషోత్తమాచార్యులు ను ఇండియన్ రిపోర్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు జయప్రకాష్ నారాయణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం శరత్ బాబు మరియు జిల్లా అధ్యక్షుడు లెజెండ్ శ్రీను జిల్లా ప్రధాన కార్యదర్శి రంగారావు మరియు ఇండియన్ రిపోర్టర్ అసోసియేషన్ సభ్యులు పవన్ మరియు విజయ్ తదితరులు జిల్లా సమాచార శాఖ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. అనంతరం ఐరా ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా సమాచార శాఖ అధికారి సిహెచ్ పురుషోత్తమాచార్యులు మాట్లాడుతూ..జిల్లా లోని పాత్రికేయుల సమస్యలను గురించి ప్రధానంగా చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు జయప్రకాశ్ నారాయణ మాట్లాడుతూ.. అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకు అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని కోరడం జరిగింది. ప్రధానంగా జర్నలిస్టుల సమస్యల పై చర్చించడం జరిగింది. ఆగస్టు చివరి నాటికి తప్పకుండా అర్హత కలిగిన ప్రతి ఒక్క జర్నలిస్టుకు కొత్త అక్రిడేషన్ కార్డులు వస్తాయని అందుకు సంబంధించిన ప్రక్రియ వేగవంతంగా మంత్రి పార్థసారథి ఆధ్వర్యంలోని కమిటీ సభ్యులు ఆగస్టు చివరి నాటికి అక్రిడేషన్ల పూర్తి చేయడానికి సానుకూలంగా ఉన్నారని డిపిఆర్ఓ పురుషోత్తమాచార్యులు తెలిపారు. పాత్రికేయుల సమస్యలు ఏదైనా ఉంటే తమ దృష్టికి తెస్తే తక్షణమే పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు.

# మంత్రి ఫరూక్ కు కృతజ్ఞతలు తెలిపిన టిడిపి లీగల్ సెల్ నాయకులు.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 27:** నంద్యాల మూడవ అదనపు జిల్లా జడ్జి కోర్టుకు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నంద్యాల నియోజకవర్గ మిట్నాల గ్రామానికి చెందిన నంద్యాల జిల్లా టిడిపి లీగల్ సెల్ అధ్యక్షులు అడ్వకేట్ శీలం నాగ రాజేశ్వర్ రెడ్డిని నియమించిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ , టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ కు టిడిపి నంద్యాల లీగల్ సెల్ సభ్యులు వారి కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ టీడీపీ లీగల్ సెల్ స్టేట్ సెక్రటరీ పీడీహెచ్ బాబు, చాబోలు ఇలియాస్, అస్మద్దీన్ మరియు నంద్యాల జిల్లా టిడిపి లీగల్ సెల్ సభ్యులు ప్రసాద్ రెడ్డి , నంద్యాల బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు గొల్ల జయకృష్ణ , ప్రతాప్ రెడ్డి, అడ్డగాల్ల వెంకటేశ్వర్లు, భూమా వెంకట్ రెడ్డి, వెంకటేశ్వరరావు, రఘు ప్రకాష్, ఎస్సై ఖలీల్, సాయిరాం, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరమును ప్రారంభించిన ఎన్ఎండి ఫయాజ్, తులసి రెడ్డి.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 27:**

నంద్యాల పట్టణంలోని 19వ వార్డు పోన్నాపురం కాలనీలో ఎలిషేద్దాయి బిల్డింగ్ లో 19 వ వార్డు ఇంచార్జ్ షేక్ మహమ్మద్ రఫీ (షేక్ మున్న) ఆధ్వర్యంలో శాంతిరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వారిచే ఏర్పాటు చేయబడిన ఉచిత వైద్య శిబిరం ను టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ , మార్కెట్ డైరెక్టర్ తులసి రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ ఆరోగ్యం పట్ల ప్రజలు నిర్లక్ష్యం , అజాగ్రత్తగా వ్యవహరిస్తారని , వారికి అవగాహన కల్పించేందుకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ శిబిరంలో ప్రజలకు, విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి, మందులను పంపిణీ చేశారన్నారు. ఈ






శిబిరం నందు జనరల్ సర్జరీ , ఆప్తమాలజీ , కార్డియాలజీ , డెర్మటాలజీ , ఆర్థో , గైనకాలజీ మరియు చెవి , ముక్కు , గొంతు సంబంధించిన వ్యాధులకు సుమారు 150 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎలిషేద్దాయి సన్నిధి ఫౌండేషన్ అధినేత ఇమ్మానియేలు, ప్రభు ఇమ్మానియేలు , మాజీ ఎంపీటీసీ ఈడీగా జనార్ధన్ గౌడ్ , గొల్ల రమణ , ఖాజా శంకర్ , సుబ్బు , బైరెడ్డి సుబ్బయ్య , కోడూరు శ్రీనివాసులు , కెసిపి పుల్లయ్య , అడ్వకేట్ హరి , పుట్ట నాగరాజు , విద్యా కమిటీ చైర్మన్ షేక్ మహబూబ్ బాషా , అబ్దుల్లా , నాగేశం , సురేష్ చౌదరి , సానికల రాము చలపతి , షేక్ ముర్తుజా సురేష్ , నాగన్న , సతీష్ , స్టోర్ డీలర్ జంబులయ్య తదితరులు పాల్గొన్నారు.

# పాపమునకు ప్రాయశ్చిత్తము - మోక్షకారకము హరినామము..

**డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే**

**మిడుతూరులో ఘనంగా ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు.**



ఆంధ్ర ప్రగతి నందికొట్కూరు జూన్ 27:భగవన్నామము సకల పాపముల నుండి విముక్తిని కలిగించి, ఉత్తమ గతులను ప్రాప్తింపచేస్తుందని, ఎన్నో జప, తప, హోమాదికాలు చేసినంతటి పుణ్యఫలం ఈ యుగంలో కేవలం భగవన్నామ స్మరణకే కలుగుతుందని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా, మండల కేంద్రమైన మిడుతూరులోని శ్రీకృష్ణ మందిరం నందు గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాల ముగింపు సందర్భంగా గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు భాగవతంలోని అజామిళోపాఖ్యానంపై ప్రవచించారు. అంతకు ముందు మూడు రోజులు శ్రీమద్రామాయణం, మహాభారతం, భగవద్గీతలపై డోన్ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, ప్రముఖ కవి డాక్టర్ తొగట సురేశ్ బాబు చేసిన ధార్మిక ప్రవచనాలు భక్తులను తన్మయ పరచినవి. ఈ కార్యక్రమంలో ధర్మప్రచారకులు చెంచు రామ్మోహన్ రావు, భజన మండలి అధ్యక్షులు బన్నూరు రామకృష్ణారెడ్డి, దాలు చిట్టిబాబు, బన్నూరు శ్రీనివాస్ రెడ్డి, భజన నారాయణ, కె. మదన మోహనాచారి, అర్చకులు అన్నమరాజు వెంకట్రామయ్య, మధు, సంపంగి వెంకటేశ్వర్లు, ఆర్.కిరణ్, జనార్దన్ యాదవ్, జె. వెంకటేశ్వర్లు, జయరాములు యాదవ్, శివ, నాగ సుబ్బుడు, ధర్మ ప్రచార మండలి సభ్యులు ఎ. శివశంకర్ రెడ్డి,భజన మండలి సభ్యులతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# సమాజంలో మహిళలను గౌరవించాలి..!

**-మద్యం సేవించి వాహనాలు నడపరాదు.**

**-మహిళలపై అత్యాచారాలు నేరాలపై సదస్సు.**

**-మైనర్లు వాహనాలు నడిపోతే చర్యలు తప్పవు.**

**-హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలి.**

**వడ్డెమాను గ్రామంలో అవగాహన సదస్సు నందు పాల్గొన్న ఆత్మకూరు డీఎస్పీ**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా జూన్ 27:**

ప్రస్తుత సమాజంలో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో మహిళలను గౌరవించాల్సిన బాధ్యత అందరి పైన ఉందని ఆత్మకూరు డీఎస్పీ రామంజీ నాయక్ ప్రజలకు సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని వడ్డెమాను గ్రామంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు నేరాలపై నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు ఆత్మకూరు డీఎస్పీ రామంజీ నాయక్ సూచనలతో నందికొట్కూరు రూరల్ సీఐ సుబ్రహ్మణ్యం



ఆధ్వర్యంలో బ్రాహ్మణకొట్కూరు ఎస్సై తిరుపాల్ అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ యువత నగదు కోసం దొంగతనాలు, చైన్ స్నాచర్, చెడు అలవాట్లకు గురై తప్పుదారి పడుతున్నారని వారిని సరైన మార్గంలో నడిపించాల్సిన బాధ్యత తల్లిదండ్రులు తీసుకోవాలన్నారు . గ్రామాలలో అలజడులు సృష్టిస్తూ శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే అటువంటి వారిపై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. గ్రామంలో ఎవరు మైనర్లకు వాహనాలు ఇవ్వరాదన్నారు. మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మైనర్లు వాహనాలు



అతివేగంగా నడుపుతూ, రోడ్డుప్రమాదాలకు గురవుతున్నారన్నారు. మద్యం సేవించి ఎవరు వాహనాలు నడపరాదని కుటుంబంలో ఒక వ్యక్తికి ఏదైనా ప్రమాదం జరిగి కోల్పోతే ఆ బాధ ఎవరు భరించలేనిదన్నారు. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు జాగ్రత్తగా వారి కుటుంబాలను దృష్టిలో పెట్టుకొని వాహనాలు నడపాలని సూచించారు. ద్విచక్ర వాహనాలు నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని , త్రీ వీలర్ , ఇతర వాహనాలు నడిపే వారు మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కట్టా సత్యం రెడ్డి , గ్రామ సర్పంచ్ రామచంద్రుడు ,పోలీస్ సిబ్బంది వెంకటేశ్వర్లు, చెన్నయ్య, గ్రామ ప్రజలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పాణ్యం సిమెంట్ ఫ్యాక్టరీ వల్ల స్థానికులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు.

### ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, ఎమ్మెల్యే కోట్ల జయ సూర్యప్రకాష్ రెడ్డిలు.



**ఆంధ్ర ప్రగతి డోన్ జూన్ 27:** నంద్యాల జిల్లా డోన్ నియోజకవర్గం బేతంచర్ల మండలంలోని సిమెంట్ నగర్ గ్రామం వద్ద ఉన్న పాణ్యం సిమెంట్ ఫ్యాక్టరీ వల్ల స్థానికులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభిస్థాయని నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూరప్రకాష్ రెడ్డిలు అన్నారు. శుక్రవారం బేతంచెర్ల మండలం సిమెంట్ నగర్ వద్ద ఉన్న పాణ్యం సిమెంట్ ఫ్యాక్టరీ పునఃప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డిలు హాజరై, ఫ్యాక్టరీ ఉద్యోగులు, కార్మికులు, ప్రజలతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ చొరవతో పాణ్యం సిమెంట్ పరిశ్రమ పునఃప్రారంభం అయిందని, ఈ పరిశ్రమ వల్ల స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని వారు పేర్కొన్నారు.

# మహిళల జీవన ప్రమాణాల మెరుగుదలకు సూక్ష్మ ప్రణాళికలు రూపొందించాలి.

### ఉన్నతి, స్త్రీనిధి రుణాలు వేగవంతంగా రికవరీ చేయండి.

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జూన్, 27:**



స్వయం సహాయ సంఘాల మహిళల జీవన ప్రమాణాల మెరుగుదలకు, ఉపాధి కల్పించడానికి వార్షిక సూక్ష్మ ప్రణాళికలను త్వరితగతిన రూపొందించాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాలులో డిఆర్డిఎ, వెలుగు అంశాలపై డిపిఎంలు, ఎపిఎంలు, సిసిలతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... గ్రామీణ మహిళల ఆర్థిక స్వావలంబనకు రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోంది. ఇందుకు సంబంధించిన ప్రణాళికలను పటిష్టంగా రూపొందించి ముందుకు వెళ్లాలని తెలిపారు. పాడి పశువుల పెంపకంపై ఆసక్తి కలిగిన స్వయం సహాయ సంఘాలకు చేయూతను అందజేయాలన్నారు. అదే విధంగా కిచెన్ గార్డెన్స్, కంపోస్ట్ పిట్స్ కు సంబంధించి డ్వామా సిబ్బందితో సమన్వయం చేసుకొని త్వరితగతిన పూర్తి చేయాలని డిఆర్డిఎ పిడిని కలెక్టర్ ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతి కోసం ఉన్నతి పథకం క్రింద సున్నా వడ్డీతో రుణాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. రుణాలు తిరిగి చెల్లింపు పై సంఘాలకు అవగాహన కల్పించి వాటి వసూళ్లపై ఏపిఎంలు దృష్టి సారించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్డిఎ పిడి శ్రీధర్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నట్టలనివారణ డి వాల్మింగ్ మందు.

### పశువైద్యాధికారి డాక్టర్ కే దస్తగిరి.



**ఆంధ్ర ప్రగతి శిరివెళ్ళ జూన్ 27:** మండల పరిధిలోని కాదర బాధర గ్రామంలో గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందు ను శిరివెళ్ళ పశు వైద్య కారి డాక్టర్ కే .దస్తగిరి శుక్రవారం త్రాపించారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ వర్ష కాలం ముందు గొర్రెలు, మేకల్లో నట్టల నివారణ మందు తప్ప నిసరిగా త్రాపించాలన్నారు.ఈ నట్టల నివారణ మందు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందుబాటులోకి తెచ్చింద న్నారు. ఈ కార్యక్రమంలో 18 మందికి సన్న ఇవాళ పెంపకం దారులకు చెందిన 1976 గొర్రెలు , 114 మేకలకు డి వార్మింగ్ మందులను త్రాపించామన్నారు.నట్టల మందు లను త్రాపించిన జీవాలు ఆరోగ్యంగా ఉంటాయన్నారు.ఈ కార్యక్రమం జూన్ నెల 26 నుండి జూలై 10వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో ఈశ్వర్, పశుసంవర్తక కె. విజయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్స్ ను రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించడం సరికాదు.

### జులై 9 న లేబర్ కోడ్స్ పై దేశవ్యాప్త సమ్మె.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా జూన్ 27:**
కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లలను రాష్ట్ర క్యాబినెట్ ఆమోదించడం సరైంది కాదని సిఐటియు జిల్లా కార్యదర్శి నాగరాజు పేర్కొన్నారు. గురువారం సిఐటియు జనరల్ బాడీ సమావేశం సిఐటియు కార్యాలయంలో సిఐటియు పట్టణ నాయకులు రామాంజనేయులు అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశానికి సిఐటియు జిల్లా కార్యదర్శి నాగరాజు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వై ఎల్లయ్య లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు సిఐటియు జిల్లా కార్యదర్శి నాగరాజు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎల్లయ్య, సిఐటియు పట్టణ నాయకులు జి వేణుగోపాల్, వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎనిమిది గంటల పని దినాన్ని కార్మికులు పోరాటం నిర్వహించి తెచ్చుకుంటే,నరేంద్ర మోడీ ప్రభుత్వం 12 గంటల పని చేయాలని తీసుకురావడం కొత్త నిబంధనల ప్రకారం ఎనిమిది నుంచి 12 గంటల పని విధానాన్ని కి రాష్ట్ర ప్రభుత్వం తెరలేపడం దుర్మార్గమైన చర్యని వారు తెలిపారు. కార్మికులకు కనీస అవసరాలు కల్పించకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వారి జీవితాలతో చెలగాటం




ఆడుతున్నారన్ని వారు విమర్శించారు. కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని స్వతంత్రం వచ్చి ఏళ్లు గడిచిన నేటికీ పీఎఫ్,ఈ ఎస్ఐ, సౌకర్యం లేకపోవడం కనీస వేతనాలు అమలు కాకపోవడం చాలా విడ్డూరంగా ఉందని ఇది నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని వారి యొక్క అభివృద్ధికి నిదర్శనం అని వారు అన్నారు. అసంఘటితరంగా కార్మికులకు నేటికీ ఫుట్ బోర్డులు ఏర్పాటు చేయకపోవడం దుర్మార్గమైన చర్యని నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని ఎదవ చేశారు. భవన నిర్మాణ కార్మికులకు ఒకటే ఫుట్ బోర్డు ఉందని హమాలి, ఆటో వర్కర్స్, నేటికీ ఫుట్ బోర్డు ఏర్పాటు చేయకపోవడం సరైంది కాదన్నారు. వ్యవసాయ కార్మిక కూలీలకు కేరళ రాష్ట్రంలో రోజువారి కూలి 800 రూపాయలు ఇస్తున్న దేశంలో ఎక్కడ కూడా ఏ రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ కూలీలకు కనీస వేతనాలు అమలు చేయకపోవడంలో విఫలమయ్యాయి అని వారన్నారు. వ్యవసాయ కార్మికుల కూలీలకు కనీస వేతనాలు అమలు చేయాలని, ఉపాధి కూలీలకు 200 రోజులు పని దినాలు కల్పించాలని వారి డిమాండ్ చేశారు.కార్మికుల రక్త మాంసాలను పీల్చి పిప్పి చేస్తున్న వర్గానికి ఇది మరింత ఊతమిస్తుందన్నారు. టెక్నాలజీ నెపంతో ఇప్పటికే మానవ శ్రమను తగ్గిస్తున్నారని, దీనికి తోడుగా పనిగంటలు పెంచడం ఎంతవరకు సబబు అని వారు ప్రశ్నించారు. నిరుద్యోగాన్ని పెంచడానికి కొనుగోలు శక్తి నశించడానికి ఇలాంటి ప్రజావ్యతిరేక విధానాలు దోహదం చేస్తాయని వారు తెలిపారు. లేబరు కోడ్లలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా జరుగుతున్న జాతీయ సమ్మెలో యావత్ కార్మిక వర్గం పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు వెంకటరమణ, రహంతుల్లా, మద్దిలేటి, తిమ్మయ్య, శేషు, ఎస్ కే భాష, ఆశ వర్కర్స్ నాయకురాలు నాగేంద్రమ్మ,సుజాత, పుష్పవతి వివిధ కార్మిక సంఘాల నుంచి నాయకులు పాల్గొన్నారు.

# వందేమాతరం గీతం రచయిత శ్రీ బంకించంద్ర ఛటర్జీ సేవలు చిరస్మరణీయం.

### సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి.

**ఆంధ్ర ప్రగతి డోన్ జూన్ 27:** డోన్ యన్ యన్ కాలనీ ఎంపీపీ స్కూల్ హెచ్ఎం ఎల్ వి. రమణారావు జూన్ 27 వందేమాతరం గీతం రచయిత శ్రీ బంకించంద్ర ఛటర్జీ జయంతి సందర్భంగా,డోన్ పట్టణంలోని యన్ యన్ కాలనీలోని ఎంపీపీ ఎస్ స్కూల్ నందు సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి ఆద్వర్యంలో స్కూల్ హెచ్ ఎం ఎల్ వి. రమణారావు అధ్యక్షతన జూన్ 27 న శ్రీ వందేమాతరం గీతం రచించిన శ్రీ బంకించంద్ర ఛటర్జి జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూలమాల వేసి ఘణంగా నివాళి అర్పించారు. వారిని స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎల్. శ్రీనివాసులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్కూల్ హెచ్ ఎం ఎల్ వి. రమణారావు, సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి మాట్లాడుతూమన దేశ స్వాతంత్ర్య సమరయోధులను, శాస్త్రవేత్తలను ,మహనీయులను, సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి పేర్కొన్నారులి శ్రీ బంకించంద్ర ఛటర్జీ 27 జూన్, 1838 న జన్మించారు.ఈయన పేరు శ్రీ బంకించంద్ర ఛటోపాధ్యాయ్'. బ్రిటిష్ వారు పలకలేక 'ఛటర్జీ' అని పిలువసాగారు. బ్రిటిష్ వారిని అనుకరిస్తూ ప్రపంచంకూడా 'ఛటర్జీ' అని పిలవడం ప్రారంభించింది. ఇతను బెంగాలీ కవి, వ్యాసరచయిత మరియు సంపాదకుడు. ఇతని రచన వందేమాతరం ఇతనికి మంచి పేరు తెచ్చి పెట్టింది. ఇతను వ్రాసిన ఆనంద్ మఠ్ అనే నవలనుండి ఈ గీతాన్ని సంగ్రహించారు. ఈ గీతం




భారత స్వతంత్ర సంగ్రామంలో సమరశంఖంగా పనిచేసింది. ఆధునిక భారతీయ సాహిత్య చరిత్రలో బంకించంద్ర చటర్జీ అగ్రగణ్యుడు ప్రపంచ సాహిత్య చరిత్రలో జాతుల విముక్తి పోరాటాలలో, స్వాతంత్ర్య సమర చరిత్రలో ఒక మహా కవి రచించిన దేశభక్తి గీతం తన జాతి జనులను ఉత్తేజపరిచి, ఉద్యమింపజేసిన సంఘటన, బంకించంద్రుడి విషయంలో లాగ మరొక దేశంలో, మరొక దేశ స్వాంతత్ర్యోద్యమంలో సంభవించలేదు. భారతదేశ స్వాతంత్ర్యోద్యమం ఒక నిర్ణాయక ఫలసిద్ధి దిశగా చైతన్యవంతమవుతున్నప్పుడు వందేమాతరం గీతం దాని వేగాన్ని త్వరితం చేసింది ఈయన 8 ఏప్రిల్ 1894 న స్వర్గస్తులైనారు.
మన దేశం కోసం అహర్నిషలు కష్టపడి మనకు స్వాతంత్ర్యం తెచ్చిన మహనీయులను అనుక్షణం స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి ,స్కూల్ హెచ్ఎం ఎల్వి రమణారావు కోరారు.
అలాగే సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి విద్యార్థులకు ఆరోగ్యం,కాలుష్యం పై అవగాహణ కలిగించారు. వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశు భ్రతను ప్రతి ఒక్కరు పాటించాలి. పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవడం వల్ల దోమలు వృద్ధి చెందకుండా దోమకాటు నుంచి వచ్చేవిష జ్వరాల నుంచి కాపాడుకోవచ్చని తెలియజేశారు. వాతావరణ కాలుష్యాన్ని నివారించడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములై గాలిలో ఆక్సిజన్ శాతాన్ని పెంచేందుకు కృషి చేయాలి. వాతావరణ కాలుష్యానికి హానికరమైన ప్లాస్టిక్ నిరోధించాలి. ప్లాస్టిక్ ని వాడకుండా మన ఆరోగ్యాలు మనమే కాపాడుకోవాలి. విరివిగా మొక్కలు నాటి మహావృక్షాలుగా తయారు చేసి వాతావరణ కాలుష్యాన్ని నివారించి ఓజోన్ పరిరక్షణ - ఓజోన్ పొరను రక్షించుకోవాలని తెలిపారు. ఆరోగ్యం పై జాగ్రత్తగా ఉండాలని వైద్యనిపుణులను సంప్రదించకుండా నొప్పులు మాత్రలు వాడరాదు.చేతులు శుభ్రంగా కడుక్కోవాలని , తుమ్మినప్పుడు, దగ్గినప్పుడు ముక్కు,నోటికి చేతిరుమాలు అడ్డం పెట్టుకోవాలని,నీళ్ళు శరీరానికి తగ్గట్టుగా త్రాగాలని, ముఖ్యంగా పిల్లలు జంక్ ఫుడ్ తినరాదని, తగిన సమయం నిద్రపోవాలని, బహిరంగ ప్రదేశాలలో ఉమ్మి వేయకూడదని, జ్వరం వచ్చిందంటే ప్రభుత్వ వైద్యశాలలో వైద్యనిపుణులను సంప్రదించి చికిత్స చేయించుకోవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి తెలిపారు.

# మునగాల రామ సుబ్బారెడ్డి హత్యను ఖండిస్తున్నా..!

### దోషులను కఠినంగా శిక్షించాలి. మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి.

**ఆంధ్ర ప్రగతి మహానంది జూన్ 27:** నంద్యాల జిల్లా మహానంది మండలం మసీదు పురం గ్రామానికి చెందిన మునగాల రామ సుబ్బారెడ్డి అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటనపై శ్రీశైలం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి తీవ్రంగా ఖండించారు. మునగాల రామ సుబ్బారెడ్డి మృతి ముమ్మాటికి హత్య అని, దోషులను కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు హత్య ఘటనపై న్యాయం కోరుతూ శుక్రవారం మీడియాతో ఆయన మాట్లాడారు.మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి మాట్లాడుతూ... మహానంది మండలం మసీదు పురం గ్రామానికి చెందిన మునగాల రామ సుబ్బారెడ్డిని దారుణంగా హత్య చేశారని, దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. దీనికంతటికీ



కారణం మద్యం అని, మద్యం ఏరులై పారుతున్నదని, స్త్రీ లకు రక్షణ లేదని, రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం ప్రకారం అత్యాచారాలు, అఘాయిత్యాలు, మార్డర్లు, మానభంగాలు జరుగుతున్నాయన్నారు. శ్రీశైలం నియోజకవర్గంలో ఇప్పటికే మూడు దారుణ హత్యలు




జరిగాయన్నారు. మునగాల రామ సుబ్బారెడ్డి హత్యను నిష్పాక్షికంగా విచారణ చేపట్టాలని దోషులను కఠినంగా శిక్షించాలని కోరారు. అలాగే హత్యలకు కారణమైన మద్యాన్ని రూపుమాపుతారా? కొనసాగిస్తారా? కూటమి ప్రభుత్వం చెప్పాలన్నారు.

# జిల్లాను చెత్త రహితంగా రూపొందించడంలో బాధ్యతగా పనిచేయాలి.

### స్వచ్ఛ సర్వేక్షణ గ్రామీణ్ కార్యక్రమాలలో మెరుగైన ఫలితాలు సాధించాలి.

### పిఆర్ వన్ యాప్ లో సరైన డేటాను నమోదు చేయండి.జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జూన్, 27:**
నంద్యాల జిల్లాను చెత్త రహితంగా రూపొందించడంలో బాధ్యతయుతంగా పనిచేయాలని ఎంపిడిఓలు, ఈఓపిఆర్డిలు, పంచాయతీ కార్యదర్శిలను జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని సెంటినరీ హాలులో స్వచ్ఛ సర్వేక్షణ గ్రామీణ్ 2025 పై ఎంపిడిఓలు, ఈఓపిఆర్డిలు, పంచాయతీ కార్యదర్శిలకు ఒకరోజు జిల్లా స్థాయి వర్క్ షాప్ నిర్వహించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... జిల్లాలో స్వచ్ఛ సర్వేక్షణ గ్రామీణ్ కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారించి జిల్లాను పారిశుద్ధ్యపరంగా పరిశు భ్రంగా ఉండేలా చిత్తశుద్ధితో కృషి చేయాలన్నారు. జిల్లాకు స్వచ్ఛ సర్వేక్షణ టీమ్స్ రావడం జరుగుతోందన్నారు. అకడమిక్ మేనేజ్మెంట్ స్టడీస్ ఆధ్వర్యంలో జిల్లాలో ఉన్న గ్రామాలను పరిశీలించి అక్కడ నిర్వహిస్తున్న పారిశుద్ధ్య పనులను పరిశీలించి పరిశుభ్రంగా ఉన్న గ్రామాలకు ర్యాంకులు కేటాయిస్తారని చెప్పారు. అందుకు ఐఐఎంఎస్ డేటా నుండి వారు ఎంపిక చేసుకున్న గ్రామాల్లో స్వచ్ఛ సర్వేక్షణ అంశాలపై నిర్వహిస్తున్న కార్యకలాపాలను పూర్తి స్థాయిలో పరిశీలించి పరిశుభ్రతను బట్టి మార్కులు నిర్ణయించడం జరుగుతోందన్నారు. గ్రామంలో ఉండే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సంత మార్కెట్లు, అంగన్వాడీ, పాఠశాలలు, ఎక్కువ జన సమూహాలు ఉండే ప్రాంతాలలో స్వచ్ఛత కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించాలని సూచించారు. ఎంపిడిఓలు, పంచాయతీ కార్యదర్శులు, ఈఓఆర్డిలు గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా శ్రద్ధ చూపాలన్నారు. అదే విధంగా పిఆర్ వన్ యాప్ లో సరైన వివరాలు నమోదు చేయాలని పేర్కొన్నారు. అపరిశుభ్రంగా ఉన్న ప్రదేశాల ఫోటోలను వెక్టార్ హైజీన్ యాప్ లో ఆశా, ఎఎన్ఎంలు అప్లోడ్ చేయగానే, సంబంధిత పంచాయతీ కార్యదర్శులు వెంటనే చెత్తను క్లియర్ చేయాలని సదరు అంశాన్ని కూడా ఆశా, ఎఎన్ఎంలు ధృవీకరించాల్సి ఉంటుందన్నారు. అదే విధంగా వర్షాకాలంలో డయేరియా ఎక్కువగా ప్రబలే అవకాశం ఉంటుందని అందుకు ఎంపిడిఓలు అప్రమత్తంగా ఉండాలన్నారు.
పిజిఆర్ఎస్ సర్వే, గ్రామ సచివాలయ సర్వేలపై ముఖ్యమంత్రి నేరుగా సమీక్ష చేయడం జరుగుతుందన్నారు. జిల్లా, మండలంలో నిర్వహించే సర్వేలపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న తల్లికి వందనంకు సంబంధించి వస్తున్న దరఖాస్తులను నేరుగా



ఎంపిడిఓలు పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించేలా చూడాలన్నారు. వైద్య సహాయం, ఆర్థిక సహాయం కోసం ప్రజలు ఎవరైనా దరఖాస్తు చేసుకుంటే వెంటనే జిల్లా యంత్రాంగానికి పంపాలని, వాటిని పరిశీలించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ లో అమలు చేయాల్సిన కార్యక్రమాలు, చేపట్టాల్సిన చర్యలు తదితరాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మాస్టర్ ట్రైనర్ అవగాహన కల్పించారు.ఈ సమావేశంలో డిపిఓ లలితా బాయి, డిప్యూటీ సీఈఓ సుబ్బారెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ మనోహర్, డిఎల్పిఓ మంజుల వాణి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# 2029 పోలీస్ క్రీడల ఆతిథ్య దేశంగా భారత్

## అహ్మదాద్ వేదికగా క్రీడా పోటీల నిర్వహణ

## వివరాలు వెల్లడించిన హోంమంత్రి అమిత్ షా

న్యూఢిల్లీ,:**జూన్ 27 ఆంధ్ర ప్రగతి**



ప్రపంచ పోలీసు క్రీడల ఆతిథ్య దేశంగా భారత్ ఎంపికైంది. ప్రతిష్టాత్మకమైన 2029 ప్రపంచ పోలీస్, అగ్నిమాపక క్రీడలకు అహ్మదాబాద్ వేదిక కానుంది. ఈ క్రీడలకు ఆతిథ్య దేశంగా భారత్ ఎంపికైనట్టు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా తెలిపారు. గుజరాత్‌లోని అహ్మదాబాద్ వేదికగా ఈ క్రీడలు నిర్వహించనున్నట్టు చెప్పారు. ఈ అవకాశం దక్కడం ప్రతి భారతీయుడికి గర్వకారణమని పేర్కొన్నారు. 'పోలీసు క్రీడల నిర్వహణకు భారత్ ప్రతిష్టాత్మక బిడ్‌ను గెలుచుకొంది. కేంద్ర ప్రభుత్వం నిర్మించిన విస్తారమైన క్రీడా మౌలిక సదుపాయాలకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు లభించింది. 1985 నుంచి రెండేళ్లకు ఒకసారి ప్రపంచ పోలీసు, అగ్నిమాపక కీ్రడలు జరుగుతున్నాయి. ఇప్పటివరకు 20 సార్లు ఈ పోటీలు జరిగాయి. అమెరికా 8, కెనడా 5, యూరప్ 4, బ్రిటన్ 2, చైనా ఒకసారి ఈ క్రీడలు నిర్వహించాయి. 2007 నుంచి 2023 వరకు భారత పోలీసు సిబ్బంది 1400 పతకాలు గెలుచుకున్నారు' అని అమిత్ షా వివరించారు. ఆతిథ్య దేశంగా భారత్ ఎంపికవడంతో ఆనందాన్ని వ్యక్తం చేస్తూ కేంద్ర హోం మంత్రి అమిత్ షా వివరాలు వెల్లడించారు. ప్రతి భారత పౌరుడికి ఇది గొప్ప గర్వకారణమని అమిత్ షా పేర్కొన్నారు. పోలీసు క్రీడల నిర్వహణకు భారత్ ప్రతిష్టాత్మక బిడ్‌ను గెలుచుకుందని అమిత్ షా తెలిపారు. 2023 కెనడాలో జరిగిన 20 పోలీసు క్రీడల్లో 343 పథకాలను 133 మంది పోలీసు సిబ్బంది గెలుచుకున్నారు. వీటిలో 224 బంగారు, 82 వెండి, 37 కాంస్య పథకాలు ఉన్నాయి. 2007 నుంచి 2023 వరకు 1400 పథకాలను భారత పోలీసు సిబ్బంది గెలుచుకున్నారు.ం

# చెరువులోకి దిగి ముగ్గురు యువకుల గల్లంతు

ఏలూరు,: ఏలూరు జిల్లా బుట్టాయగూడెం మండల పరిధిలో విషాదం చోటుచేసుకుంది. చేపలు పట్టేందుకు చెరువులోకి దిగి గల్లంతైన ముగ్గురు యువకుల మృతదేహాలు లభ్యమయ్యాయి. దీంతో వారి కుటుంబాల్లో తీవ్ర విషాదం నింపింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. చిన్న రవ్వారిగూడెం గ్రామానికి చెందిన యువకులు మడి దేవేంద్ర కుమార్ (18), తెల్లం సీతారామరాజు (30), తెల్లం కిశోర్ (21) శుక్రవారం మధ్యాహ్నం దండిపూడి సమీపంలో ఉన్న చెరువులో చేపలు పట్టేందుకు దిగారు. లోతు ఎక్కువ ఉండడంతో ప్రమాదవశాత్తు ముగ్గురు గల్లంతయ్యారు. గమనించిన స్థానికులు పోలీసులకు, కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, స్థానికుల సాయంతో మృతదేహాలను వెలికితీశారు. మృతుల్లో సీతారామరాజు, కిశోర్ సొంత అన్నదమ్ములు కావడంతో ఆ కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

-----

# మోహిత్ రెడ్డికి దక్కని ఊరట

అమరావతి **జూన్ 27 ఆంధ్ర ప్రగతి**



ఏపీ మద్యం కేసులో నిందితుడు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డికి హైకోర్టులో ఊరట దక్కలేదు. క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు తిరస్కరించింది. విజయవాడ ఏసీబీ కోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణ ఉండగా.. మధ్యంతర రక్షణ ఇవ్వలేమని హైకోర్టు స్పష్టం చేసింది. మద్యం కేసులో ఏ 39గా ఉన్న మోహిత్‌రెడ్డి ఎఫ్ఐఆర్‌లో తన పేరు తొలగించాలని, అరెస్టు నుంచి రక్షణ కల్పించాలని హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై శుక్రవారం విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం ముందస్తు బెయిల్ పిటిషన్‌పై దిగువ కోర్టులో విచారణ ఉండగా.. మధ్యంతర రక్షణ ఇవ్వలేమని తేల్చి చెప్పింది. కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ.. తదుపరి విచారణను వచ్చే వారానికి వాయిదా వేసింది.

------

# మూడు రాష్ట్రాలకు బిజెపి పర్యవేక్షకులు

## సంస్థాగత ఎన్నికల నిర్వహణ బాధ్యతలు

న్యూఢిల్లీ,: మూడు రాష్ట్రాల్లో పార్టీ సంస్థాగత ఎన్నికల పర్యవేక్షణకు రాష్ట్ర ఎన్నికల అధికారులను బీజేపీ శుక్రవారంనాడు నియమించింది. మహారాష్ట్ర, ఉత్తరాఖండ్, పశ్చిమబెంగాల్ రాష్ట్రాలకు ఈ నియామకాలు జరిపింది. కేంద్ర మంత్రులు కిరణ్ రిజిజు మహారాష్ట్రకు, హర్ష్ మల్హోత్రా ఉత్తరాఖండ్‌కు, కేంద్ర మాజీ మంత్రి రవిశంకర్ ప్రసాద్ పశ్చిమబెంగాల్‌కు రాష్ట్ర ఎన్నికల అధికారులుగా నియమితు లయ్యారు. మూడు రాష్ట్రాల్లో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, జాతీయ మండలి సభ్యుల ఎన్నికలకు కేంద్రం తరఫు ఇన్‌చార్జులుగా వీరు వ్యవహరిస్తారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా స్థానంలో కొత్త అధ్యక్షుడి ఎన్నిక జరగాల్సి ఉండటంతో పార్టీ సంస్థాగత ఎన్నికల ప్రక్రియ కొనసాగుతోంది. జాతీయ అధ్యక్షుడిని ఎన్నుకోవాలంటే ఆయా రాష్ట్రాల్లో పార్టీ సంస్థాగత ఎన్నికలు పూర్తి కావాల్సి ఉంటుంది. 37 రాష్ట్రాల్లో సంస్థాగత ఎన్నికలు జరగాల్సి ఉండగా, జాతీయ అధ్యక్ష ఎన్నికల ప్రక్రియకు కనీసం 19 చోట్ల ఎన్నికలు పూర్తికావాల్సి ఉంటుంది. ఇంతవరకూ 14 చోట్ల పార్టీ పార్టీ సంస్థాగత ఎన్నికలు పూర్తయ్యాయి. బీజేపీ కీలక రాష్ట్రాలైన ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, కర్ణాటక, గుజరాత్‌లోనూ పార్టీ సంస్థాగత ఎన్నికలు ఇంకా పూర్తికాలేదు. ఈ రాష్ట్రాలకు జనవరిలోనే రాష్ట్ర ఎన్నికల అధికారులను పార్టీ నియమించింది. పార్టీ జాతీయ అధ్యక్షుడి పదవీకాలం మూడేళ్ల పాటు ఉంటుంది. 2020 జనవరిలో జేపీ నడ్డా పార్టీ అధ్యక్షుడి పగ్గాలు చేపట్టారు. అయితే 2024లో లోక్‌సభ ఎన్నికల కారణంగా ఆయన పదవీకాలాన్ని పొడిగించారు. కొత్త అధ్యక్షుడి నియామకం జరిగేంత వరకూ ఆయన ఈ పదవిలో కొనసాగుతారు.

-----------

# చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి

## జిందాల్ ప్లాంట్ సందర్శించిన బాబు

## మరో ఆరుచోట్ల ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడి

గుంటూరు,: చెత్తనుంచి విద్యుత్ ఉత్పత్తి చేస్తున్న పరిశ్రమ వల్ల ఎంతో మేలు జరుగుతోందని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. పల్నాడు జిల్లా యడ్లపాడు మండలం కొత్తపాలెంలోని జిందాల్ ప్లాంట్‌ను సీఎం చంద్రబాబు సందర్శించారు. గుంటూరులో ఏఐ హ్యాకథాన్ కార్యక్రమం అనంతరం ఆయన చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి చేసే జిందాల్ ప్లాంట్‌కు వచ్చారు. విజయవాడ, గుంటూరు నగరపాలికలతో పాటు మరో 10 మున్సిపాలిటీల నుంచి నిత్యం 1400 మెట్రిక్ టన్నుల ఘన వ్యర్థాలను సేకరించి ఇక్కడికి చేరుస్తున్నారు. ప్లాంట్‌లో వ్యర్థాలను వేరు చేయడం, విద్యుత్ ఉత్పత్తికి సంబంధించిన వివరాలను కంపెనీ ప్రతినిధులు వివరించారు. తరలిస్తున్న చెత్త, తయారవుతున్న విద్యుత్, దాన్ని ఎలా వినియోగిస్తున్నారనే వివరాలు సీఎం అడిగి తెలుసుకున్నారు. గతంలో తెదేపా ప్రభుత్వం హయాంలో ఈ ప్లాంట్‌కు చంద్రబాబు శంకుస్థాపన చేశారు. ఇప్పుడు ప్లాంట్ అందుబాటులోకి వచ్చి విద్యుత్ ఉత్పత్తి చేస్తోంది. రాష్ట్రంలో మరో 6చోట్ల ఈ తరహా ప్లాంట్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. జిందాల్ ప్లాంట్ కంటే మెరుగ్గా మిగతా వాటిని ఏర్పాటు చేయాలని చంద్రబాబు ఆదేశించారు. పురపాలకశాఖ మంత్రి నారాయణ, చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, మున్సిపల్ శాఖ ఉన్నతాధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# విమాన ప్రమాద బాధితులకు సాయం

## ట్రస్ట్‌ను ఏర్పాటు చేసే యోచనలో టాటా

న్యూఢిల్లీ,**జూన్ 27 ఆంధ్ర ప్రగతి**

ఎయిరిండియా విమానం ఏఐ 171 ప్రమాద బాధితులకు ఆర్థికసాయం అందించేలా ఓ ట్రస్ట్‌ను ఏర్పాటుచేయాలని టాటా సన్స్ బోర్డును అనుమతి కోరింది. గురువారం జరిగిన కీలక సమావేశంలో ఈ ప్రతిపాదన తీసుకొచ్చినందుకు టాటా గ్రూప్ ఛైర్మన్ చంద్రశేఖరన్ సభ్యులను అభినందించినట్లు ఓ ఆంగ్ల పత్రిక కథనంలో వెల్లడించింది. ఈ సమావేశానికి టాటా ట్రస్ట్ నామినీలు నోయల్ టాటా, వేణు శ్రీనివాసన్, విజయ్‌సింగ్ హాజరయ్యారు. ఈ ట్రస్ట్‌కు రూ.500 కోట్లు కేటాయించేలా అనుమతులు కోరింది. ఈ విమాన దుర్ఘటనను టాటా సంస్థ చాలా సీరియస్‌గా తీసుకొంది. ఎయిరిండియా రోజువారీ కార్యకలాపాల పర్యవేక్షణ బాధ్యతను నేరుగా టాటాసన్స్ ఛైర్మన్ ఎన్.చంద్రశేఖరన్ తన చేతుల్లోకి తీసుకొన్నట్లు వార్తలొస్తున్నాయి. సంస్థకు ఈ దుర్ఘటన పెనుసవాలుగా మారడంతో ఆయన ఈ నిర్ణయం తీసుకొన్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వంతో సంబంధాలు, ప్రయాణికుల భద్రతను అంచనా వేయడం, విమానాల నిర్వహణ, సిబ్బంది సంక్షేమం వంటివి ఆయన పరిధిలోకి రానున్నాయి. తమ సంస్థలు




కష్టాల్లో ఉన్నప్పుడు ఛైర్మన్లు స్వయంగా రంగంలోకి దిగి వాటిని ఎదుర్కోవడం టాటా గ్రూపులో ఎప్పటినుంచో వస్తున్న సంప్రదాయం. 1989లో టాటాస్టీల్‌లో అగ్నిప్రమాదం చోటుచేసుకొని దాదాపు 50 మంది చనిపోయారు. నాడు జేఆర్‌డీ టాటా స్వయంగా రంగంలోకి దిగి ఈ సంక్షోభాన్ని ఎదుర్కొన్నారు. ఇక టాటా ్ర÷నాన్స్ కుంభకోణం, 26/11 తాజ్ హోటల్‌పై ఉగ్రదాడి సందర్భంగా ఆ వ్యవహారాలను నాటి ఛైర్మన్ రతన్ టాటా స్వయంగా పర్యవేక్షించారు. ఎన్.చంద్రశేఖరన్‌కు కూడా టీసీఎస్‌ను సంక్షోభాల నుంచి బయటపడేసిన రికార్డు ఉంది. ఇక తాజ్ హోటల్‌పై ఉగ్రదాడులు జరిగిన వేళ కూడా టాటా గ్రూప్ ఓ ట్రస్ట్‌ను ఏర్పాటు చేసింది. బాధిత ఉద్యోగుల కుటుంబాలకు దీర్ఘకాలంపాటు ఆర్థిక, నైతిక మద్దతును అందించింది. వాస్తవానికి తొలుత టాటా గ్రూప్ హోల్డింగ్ కంపెనీ అయిన టాటా సన్స్ రెండు వేర్వేరు ట్రస్ట్‌లను ఏర్పాటుచేయాలని భావించింది. వీటిల్లో ఒకటి భారతీయ బాధితుల కుటుంబాలను చూసుకొనేందుకు కాగా.. మరొకొటి విదేశీ బాధితుల కుటుంబాల కోసం. తాజాగా ట్రస్ట్‌కు కేటాయించే సొమ్ముతో 271 బాధిత కుటుంబాలకు పరిహారం చెల్లించడం, క్షతగాత్రుల వైద్య ఖర్చులు, మెడికల్ కాలేజీ పునరుద్ధరణ, సమీపంలో విమాన శకలాల కారణంగా దెబ్బతిన్న వాటిని పునరుద్ధరించడం వంటి పనులు చేపట్టనుంది. మిగిలిన మూల నిధిని బాధిత కుటుంబాల దీర్ఘకాలిక అవసరాలు తీర్చడానికి వినియోగించాలని భావిస్తున్నారు. త్వరలోనే ట్రస్ట్‌ను రిజిస్టర్ చేసే అవకాశం ఉంది. ఇదే భారత, విదేశీ బాధితుల కుటుంబాలకు నేరుగా సాయం చేస్తుంది. ఈ కార్యక్రమానికి టాటా మోటార్స్ సీఎఫ్‌వో పీబీ బాలాజీ నేతృత్వం వహించనున్నారు. ఆయనకు నియంత్రణ సంస్థలు, ఫైనాన్షియల్, కార్పొరేట్ గవర్నెన్స్‌లో మంచి అనుభవం ఉంది.

# ఆదివాసీల సంక్షేమంలో రాజీలేదు

## మావోయిస్టుల లేఖపై స్పందించిన సీతక్క

ములుగు,**జూన్ 27 ఆంధ్ర ప్రగతి**

ఆదివాసీల ప ట్ల తన చిత్తశుద్ధిని శంకించాల్సిన పనిలేదని మంత్రి సీతక్క అన్నారు. ఆదివాసీల జోలికి వెళ్లవద్దని అటవీశాఖ అధికారులకు మంత్రి కొండా సురేఖతోపాటు తానూ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామన్నారు. ఆదివాసీల వ్యవహారంలో మావోయిస్టులు తనకు సంధించిన లేఖపై తెలంగాణ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క స్పందించారు. తన మూలాలను తానెప్పుడు మరిచి పోలేదన్నారు. శు క్రవారం ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ములుగులో మంత్రి సీతక్క విలేకర్లతో మాట్లాడుతూ.. జీవో 49ను తాను వ్యతిరేకించానని గుర్తు చేశారు. మంత్రిగా ఉండి తమ పార్టీ ఎంపీ, ఎమ్మెల్యేలతో సమావేశం పెట్టానని వివరించారు. ఆ క్రమంలో కొందరు రాజకీయ నాయకుల ప్రోద్బలంతో ఒకరిద్దరు అటవీశాఖ అధికారులు తప్పా.. ఎవరూ ఆదివాసీల



జోలికి వెళ్లడం లేదని మంత్రి సీతక్క వివరణ ఇచ్చారు. అయితే ఎవరు మాట్లాడినా నిజాలు మాట్లాడాలంటూ మావోయిస్టులకు ఆమె పరోక్షంగా సూచించారు. ఆదివాసీల వ్యవహారంపై శుక్రవారం ఉదయం మంత్రి సీతక్కకు మావోయిస్టులు లేఖ రాశారు. ఈ లేఖలో వారు ఏమన్నారంటే.. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో కీలక మంత్రిగా పని చేస్తున్న మాజీ మావోయిస్టు సీతక్క.. ఆదివాసీల హక్కుల గురించి కనీసం పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్రంలో ఆదివాసీల హక్కులకు పూర్తి బాధ్యత మంత్రి సీతక్కదేనని స్పష్టం చేశారు. జీవో నెంబర్ 49తో కుమురం భీమ్ జిల్లాలోని 339 ఆదివాసీ గ్రామాలను ఖాళీ చేయించాలని ప్రభుత్వం చూస్తోందని మండిపడ్డారు. జీవో 49 కారణంగా రాష్ట్రంలో మూడు జిల్లాలు కనుమరుగవుతున్నాయంటూ ఆందోళన వ్యక్తం చేశారు. కార్పొరేట్ శక్తులకు దోచిపె÷-టటెందుకే జీవో నెం. 49 తీసుకువచ్చారంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. ఈ జీవోను వెంటనే రద్దు చేయాలంటూ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాగా, ఈ లేఖపై మంత్రి సీతక్క వెంటనే స్పందించి వివరణ ఇచ్చారు.

--------

## కోల్‌కతాలో మరో దారుణ ఘటన

# లా విద్యార్థినిపై సామూహిక అత్యాచారం

కోల్‌కతా,**జూన్ 27 ఆంధ్ర ప్రగతి**

మెడికల్ విద్యార్థిని హత్యాచాగర ఘటన మరువక ముందే కోల్‌కతాలో మరో ఘోరమైన ఘటన చోటుచేసుకుంది. ఓ లా విద్యార్థినిపై కళాశాల ప్రాంగణంలోనే సామూహిక అత్యాచారం జరిగింది. ఇటీవల ఇదే రాష్ట్రంలో ఓ జూనియర్ వైద్యురాలిపై జరిగిన హత్యాచార ఘటన దేశవ్యాప్తంగా కుదిపేసిన సంగతి తెలిసిందే. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కస్బాలోని సౌత్ కోల్‌కతా లా కళాశాలలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈనెల 25 రాత్రి ఓ విద్యార్థినిని కొందరు వ్యక్తులు బలవంతంగా సెక్యూరిటీ సిబ్బంది గదిలోకి తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడ్డారు. మరుసటిరోజు దీనిపై కేసు నమోదవడంతో.. ముగ్గురు నిందితులను అరెస్టు చేశారు. వారిలో ఇద్దరు సిబ్బంది



కాగా మరొకరు పూర్వ విద్యార్థి అని గుర్తించారు. బాధితురాలికి ప్రాథమిక చికిత్స అందించి, పూర్తిస్థాయి దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనపై భాజపా నేత అమిత్ మాలవీయా స్పందించారు. ఈ దారుణాన్ని ఖండించిన ఆయన.. రాష్ట్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. 'ఘోరం. లా విద్యార్థినిపై కాలేజీలో సామూహిక అత్యాచారం జరిగింది. నిందితుల్లో ఒక పూర్వ విద్యార్థితో పాటు ఇద్దరు సిబ్బంది కూడా ఉన్నారు. ఆశ్చర్యకరమైన విషయ మేమంటే.. టీఎంసీ పార్టీకి చెందిన ఓ సభ్యుడు కూడా ఇందులో ఉన్నట్లు తెలుస్తోంది. ఆర్జీకర్ భయానక ఘటనను మరవకముందే మరో ఘటన చోటుచేసుకుంది. పశ్చిమబెంగాల్‌లో ఇలాంటి దారుణాలు రోజురోజుకి పెరిగిపోతున్నాయి. సీఎం మమతా బెనర్జీ పాలనలో ఇక్కడి మహిళలకు భద్రత లేకుండా పోయింది. అత్యాచారం ఇక్కడ నిత్యకృత్యంగా మారింది. బాధితురాలికి, ఆమె కుటుంబసభ్యులకు భాజపా అండగా ఉంటుంది. ప్రతి నిందితుడికి శిక్ష పడేవరకు ఊరుకోం' అని ఆయన ఎక్స్‌లో రాసుకొచ్చారు.

# కొడాలికి ముందస్తు బెయిల్

## -గుడివాడ కోర్టులో ష్యూరిటీ పత్రాల దాఖలు

**జూన్ 27 ఆంధ్ర ప్రగతి**

మాజీ మంత్రి కొడాలి నానికి షరతులతో కూడిన ముందస్తు బెయిల్ మంజూరైంది. గుడివాడ పట్టణం మెయిన్ రోడ్డులోని ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పోరేషన్ ఛైర్మన్ రావి వెంకటేశ్వరరావుకు చెందిన వస్త్ర దుకాణం రావి టెక్స్ టైల్ పై 2022 డిసెంబర్ నెల్లో దాడి జరిగింది. ఈ దాడి కొడాలి నాని ప్రోద్బలంతోనే జరిగిందంటూ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో ముందస్తు బెయిల్ కోసం కొడాలి ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. కొడాలి ముందస్తు బెయిల్ దరఖాస్తును పరిశీలించిన హైకోర్టు కిందిస్థాయి కోర్టులో ష్యూరిటీ పత్రాలను సమర్పించాలని ఆదేశించింది. దీంతో గుడివాడ కోర్టుకు హాజరైన కొడాలి ఆయా పత్రాలను సమర్పించిన అనంతరం షరతులతో కూడిన



ముందస్తు బెయిల్ పొందారు. ఈ కేసులో మొదట 16మందిపై కేసులు నమోదయ్యాయి, పోలీసుల విచారణలో కొడాలి ఆదేశాల మేరకే వస్త్ర దుకాణంపై దాడికి పాల్పడినట్టు అంగీకరించారని సమాచారం. ఈ కేసులో 16మందికి కోర్టు బెయిల్ మంజూరు చేసిన సంగతి తెలిసిందే. తాజాగా కొడాలికి కూడా షరతులతో కూడిన ముందస్తు బెయిల్ మంజూరు కావడం జరిగింది. 2024 సార్వత్రిక ఎన్నికల తర్వాత కొడాలి గుడివాడలో తొలిసారిగా బహిరంగంగా కన్పించారు. ఇప్పటి వరకు కొడాలి అరెస్ట్ తప్పదంటూ ప్రచారం జరుగుతూ వచ్చింది. ఆయన అరెస్టుకు పోలీసులు రంగం సిద్ధం చేస్తున్నారంటూ వదంతులు కూడా వచ్చాయి. కొద్దిరోజుల కిందట కోల్ కతా ఎయిర్ పోర్టులో కొడాలిని అదుపులోకి తీసుకున్నారంటూ సోషల్ మీడియాలో విస్తృత ప్రచారం జరగడంతో దీనిపై పోలీసులు స్పందించి అరెస్ట్ జరగలేదని వివరణ ఇచ్చుకోవాల్సి వచ్చింది. ఈ పరిస్థితుల్లో గతంలో వస్త్ర దుకాణంపై జరిగిన దాడి కేసులో తాజాగా కొడాలికి షరతులతో కూడిన ముందస్తు బెయిల్ మంజూరు చేయడంతో వైసీపీ శ్రేణులు ఊపిరిపీల్చుకున్నాయి.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
శనివారం 28 జూన్ 2025

# కేఎల్ రాహుల్ కమిట్మెంట్ అమోఘం..



భారత దిగ్గజ క్రికెటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ రెడ్ బాల్ ఫార్మాట్‌కు రిటైర్మెంట్ ప్రకటించడంతో కేఎల్ రాహుల్ జట్టులో సీనియర్ మోస్ట్ బ్యాటర్ గా నిలిచాడు. తొలి టెస్టులో సీనియర్ గా తన టెంపర్ మెంట్ ను చూపించాడు. ఫస్ట్ ఇన్నింగ్స్ లో 42 పరుగులు చేసిన రాహుల్, రెండో టెస్టులో అద్భుత సెంచరీతో (137 రన్స్)తో అదరగొట్టాడు. అయితే ఇటీవలే బిడ్డకు తండ్రి అయిన రాహుల్.. ఇంగ్లాండ్ టూర్ ను స్కిప్ చేయకుండా, తన కమిట్మెంట్ ను చూపించాడు. ఈ మ్యాచ్ లో సినీయర్ ప్లేయర్ గా తన విలువేంటో చాటి చెప్పాడు. తాజాగా అతనిపై మాజీ క్రికెటర్, ఢిల్లీ క్యాపిటల్స్ కోచ్ హేమంగ్ బదానీ ప్రశంసలు కురిపించాడు. కమిట్మెంట్ విషయంలో రాహుల్ అద్భుతమైన వ్యక్తని పేర్కొన్నాడు. నిజానికి గత మార్చిలోనే రాహుల్ ఒక బిడ్డకు తండ్రి అయ్యాడని, ఐపీఎల్ ఆడుతూ, ఆ తర్వాత ఇంగ్లాండ్ టూర్ కు ముందుగానే వచ్చాడని బదానీ పేర్కొన్నాడు. ఇంగ్లాండ్ తో మ్యాచ్ కు ముందు ఇంట్రా స్క్వాడ్ మధ్య జరిగిన గేమ్ లో నూ పార్టిసిపేట్ చేశాడని తెలిపాడు. కావాలనుకుంటే సీనియర్ ప్లేయర్ గా ఈ మ్యాచ్ ను స్కిప్ చేసి, నేరుగా తొలి టెస్టులోనే ఆడేవాడని, అయితే కమిట్మెంట్ తోనే తను జట్టుతో పాటే వచ్చాడని తెలిపాడు. ఇక గతేడాది బోర్డర్-గావస్కర్ ట్రోఫీలో ఓపెనర్ గా ఆడి సత్తా చాటినప్పటి నుంచి, రాహుల్ ఇదే స్థానంలో ఆడుతున్నాడు. ఇప్పటివరకు తన బ్యాటింగ్ ఆర్డర్ పై స్పష్టత లేదు. అయితే రోహిత్ రిటైర్మెంట్ ప్రకటించడంతో తనకెంతో ఇష్టమైన ఓపెనింగ్ పొజిషన్ ను తను అస్వాదిస్తున్నాడు. ప్రస్తుత జట్టు యువరక్తంతో నిండి ఉండని, సీనియర్ ప్లేయర గా రాహుల్ వారికి మార్గదర్శకం చేస్తున్నాడని బదాని పేర్కొన్నాడు. కరుణ్ నాయర్ తప్ప మిగతా బ్యాటర్లు 30వ పడిలోపలే ఉన్నారని, ఇంగ్లాండ్ లో రాణించేందుకు అవసరమైన సలహాలు సూచనలు, మెళకువలు వారికి రాహుల్ నేర్పిస్తున్నట్లు చెప్పాడు. ముఖ్యంగా యశస్వి జైస్వాల్, కెప్టెన్ శుభమాన్ గిల్, నితీశ్ రెడ్డి, సాయి సుదర్శన్ లాంటి వారికి అందుబాటులో ఉంటూ, వారికి అవసరమైన గైడెన్స్ ఇస్తున్నాడని తెలిపాడు. మరోవైపు ఈ పర్యటనలో తొలి టెస్టులో రాహుల్ రాణించడంపై బదానీ ఆనందం వ్యక్తం చేశాడు. ఇక గతంలోనూ ఇక్కడ ఆడిన అనుభవం ఉన్న రాహుల్ మరింతగా రాణిస్తాడని విశ్వాసం వ్యక్తం చేశాడు. గతేడాది సీని నటుడు సునీల్ షెట్టి కూతురు, మాజీ హీరోయిన్ ఆతియా షెట్టిని రాహుల్ వివాహం చేసుకున్న సంగతి తెలిసిందే.

# రెండో టెస్టులో బుమ్రా ఆడేది అనుమానం!!

మూలిగే నక్క మీద తాటి పండు పడినట్లు అయింది టీమిండియా తాజా పరిస్థితి. ఇప్పటికే తొలి టెస్టులో ఓడిపోయన బాధలో ఉన్న భారత జట్టుకు స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా సేవలు దూరం కానున్నట్లు తెలుస్తోంది. వర్క్ లోడ్ మేనేజ్మెంట్ లో భాగంగా ఐదు టెస్టుల సిరీస్ లో కేవలం మూడింటిలోనే తను ఆడించనున్నట్లు కోచ్ గౌతం గంభీర్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తొలి టెస్టు తర్వాత రెండో టెస్టులో తను ఆడేది అనుమానంగా ఉందని బోర్డు వర్గాలు పేర్కొంటున్నాయి. జూలై 2 న బర్మింగ్ హామ్ లో ఈ మ్యాచ్ ప్రారంభం కానుంది. అయితే బుమ్రా ఆడకపోతే అతని స్థానంలో ఎవరు ఆడేది అనేదానిపై సంధిగ్ధం నెలకొంది. లెఫ్టార్మ్ పేసర్ అర్షదీప్ సింగ్, ఆకాశ్ దీప్ సింగ్ లలో ఒకరిని ఆడించే అవకాశముంది. ఇక తొలి టెస్టులో భారీగా పరుగులు సమర్పించుకున్న ప్రసిధ్ కృష్ణను కూడా పక్కన పెట్టే అవకాశముంది. ఇక ప్లేయింగ్ లెవన్ లో పలు మార్పులు ఉండే అవకాశమున్నట్లు సమాచారం. మూడో నెంబర్లో సాయి సుదర్శన్ కు బదులుగా కరుణ్ నాయర్ ను ఆడించడంతోపాటు పేస్ ఆల్ రౌండర్ శార్దూల్ ఠాకూర్ ప్లేస్ లో తెలుగు కుర్రాడు నితీశ్ రెడ్డిని బరిలోకి దించవచ్చు. మరో బ్యాటర్ కావాలనుకుంటే సర్ఫరాజ్ ఖాన్, ధ్రువ్ జురెల్ లో ఒకరిని ఆడించవచ్చు. తొలి టెస్టులో భారత బౌలర్లలో బుమ్రా మాత్రమే రాణించాడు. తొలి ఇన్నింగ్స్ లో ఐదు వికెట్లు తీసి ఇంగ్లాండ్ కు ముకుతాడు వేశాడు. తను చాలా ఎకానమీతో బౌలింగ్ చేసి ఇంగ్లాండ్ లో కాస్త కంగారూ పుట్టించాడు. తొలి టెస్టు ఓటమిలో ఉన్న టీమిండియాకు బుమ్రాను రెండో టెస్టులో ఆడించాలని మాజీలు సూచిస్తున్నారు. బర్మింగ్ హామ్ లో బుమ్రా ఆడకపోతే చాలా కష్టమని, ఒకవేళ ఆ టెస్టులో ఓడిపోతే 2-0తో వెనుకంజలో ఉండి, పుంజుకోవడం కష్టమని వ్యాఖ్యానించాడు. రెండో టెస్టుకు, తొలి టెస్టుకు మధ్య గ్యాప్ వారానికపైగా ఉండటంతో బుమ్రాను ఆడిస్తే మంచిదని పేర్కొన్నాడు. కావాలంటే వ్యవధి తక్కువగా ఉన్న మూడో టెస్టును బుమ్రా స్కిప్ చేస్తే సరిపోతుందని తెలిపాడు. మరోవైపు ఐదు టెస్టులను ఆడించాలని దిగ్గజ క్రికెటర్ సునీల్ గావస్కర్ అభిప్రాయపడగా, గంభీర్ దాన్ని కొట్టిపారేశాడు. వర్క్ లోడ్ మేనేజ్మెంట్ లో భాగంగా బుమ్రాను మూడు టెస్టులు మాత్రమే ఆడిస్తామని నిర్ణయమైపోయిందని, ఇప్పుడు దాన్ని మార్చే అవకాశం లేదని తెలిపాడు. మున్ముందు చాలా క్రికెట్ ఆడాల్సి ఉండటంతో బుమ్రా సేవలు అవసరమని వివరణ ఇచ్చాడు. ఏదేమైనా ఇంకా ఆరు రోజుల సమయం ఉండటంతో బుమ్రా రెండో టెస్టు



# త్వరలోనే టీమిండియా ఆసీస్ పర్యటన



### రోహిత్ ,కోహ్లీలు జట్టులో చేరే అవకాశం

ప్రతిష్ఠాత్మక టీ 20 ప్రపంచకప్ కు ముందు భారత జట్టు ఎక్కువగా టీ20లు, వన్డేలు ఆడడంపైనే దృష్టి సారించింది. ఈ క్రమంలోనే టీమిండియా ఆస్ట్రేలియాలోనూ పర్యటించనుంది. అక్కడ ఆతిథ్య జట్టుతో మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్, ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ ఆడుతుంది. వన్డే సిరీస్ అక్టోబర్ 19, 2025న పెర్త్ నుండి ప్రారంభమై అక్టోబర్ 25న సిడ్నీలో ముగుస్తుంది. ఆశ్చర్యకరంగా ఇండియా వర్సెస్ ఆస్ట్రేలియా వన్డే, టీ20 సిరీస్‌ల అన్ని మ్యాచ్‌ల టిక్కెట్లు అమ్ముడయ్యాయని వార్తలు వస్తున్నాయి. బహుశా రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ కూడా వన్డే సిరీస్‌లో ఆడనుండడం దీనికి కారణం కావొచ్చు.వన్డే సిరీస్.. తొలి వన్డే: అక్టోబర్ 19 - పెర్త్ స్టేడియం రెండో వన్డే: అక్టోబర్ 23 - అడిలైడ్ ఓవల్ మూడో వన్డే: అక్టోబర్ 25 - సిడ్నీ క్రికెట్ స్టేడియం వన్డే సిరీస్ తర్వాత, రెండు జట్లు ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో తలపడతాయి, ఇది అక్టోబర్ 29న కాన్‌బెర్రాలో ప్రారంభమై నవంబర్ 8న బ్రిస్బేన్‌లో ముగుస్తుంది. టీ20 ఫార్మాట్‌లో జరిగే ఈ సిరీస్, రాబోయే టీ20 ప్రపంచ కప్‌కు సన్నద్ధమయ్యేందుకు మంచి అవకాశం. టీ20 సిరీస్.తొలి టీ20: అక్టోబర్ 29 - కాన్‌బెర్రారెండో టీ20: అక్టోబర్ 31 - మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్‌మూడో టీ20: నవంబర్ 2 - హోబార్ట్‌నాలుగో టీ20: నవంబర్ 6 - గోల్డ్ కోస్ట్ స్టేడియంఐదో టీ20: నవంబర్ 8 - గబ్బా క్రికెట్ స్టేడియంకోహ్లీ-రోహిత్ ల కోసం..అక్టోబర్-నవంబర్ నెలల్లో జరగనున్న ఇండియా-ఆస్ట్రేలియా వన్డే సిరీస్ కోసం క్రికెట్ అభిమానులు వేయి కళ్లతో ఎదురుచూస్తున్నారని క్రికెట్ ఆస్ట్రేలియా తెలిపింది. "సిడ్నీ క్రికెట్ గ్రౌండ్‌లో జరిగే వన్డే, కాన్‌బెర్రాలోని టీ20ఐ టిక్కెట్లు నాలుగు నెలల ముందుగానే అమ్ముడయ్యాయి. ఇది ఈ మ్యాచ్‌లకు అధిక డిమాండ్‌ను సూచిస్తోంది. ఈ మ్యాచ్‌లు మాత్రమే కాకుండా, ఎంసిజిలో జరిగే టీ20 , గబ్బాలో జరిగే టీ20ఐలకు కూడా అధిక డిమాండ్ ఉంది" అని క్రికెట్ ఆస్ట్రేలియా ఒక ప్రకటనలో తెలిపింది.



# అండర్-19 వన్డే సిరీస్‌లో వైభవ్ సూర్యవంశీ విధ్వంసం

ఇంగ్లాండ్‌తో జరుగుతోన్న అండర్-19 వన్డే సిరీస్‌లో వైభవ్ సూర్యవంశీ విధ్వంసం సృష్టించాడు. తన జట్టు కెప్టెన్ ఆయుష్ మాత్రేతో కలిసి అద్భుత ఇన్నింగ్స్ ఆడాడు. అండర్ 19 వన్డే సిరీస్‌లో భారత్ తరఫున వైభవ్ సూర్యవంశీ, ఆయుష్ మాత్రే ఓపెనింగ్ దిగారు. పరుగుల వరద పారించి.. ఇంగ్లాండ్‌పై తమ ఆధిపత్యాన్ని ప్రదర్శించారు. జూన్ 27న హెూవ్‌లో భారత్, ఇంగ్లాండ్ అండర్ 19 జట్ల మధ్య తొలి వన్డే మ్యాచ్ జరగనుంది. దీనికి ముందు వైభవ్ సూర్యవంశీ, ఆయుష్ మాత్రేతో కలిసి 3 మ్యాచ్‌ల్లో ఓపెనింగ్ పార్టనర్‌షిప్ దిగాడు. ఆ 3 మ్యాచ్‌ల్లో, వారిద్దరూ కలిసి 81 బంతుల్లో 123 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఈ సమయంలో వారిద్దరూ కలిసి 25 బౌండరీలు కొట్టారు. అందులో 5 సిక్సర్లు, 8 ఫోర్లు వైభవ్ సూర్యవంశీ.. 12 ఫోర్లు ఆయుష్ మాత్రే బాదాడు.ఇప్పటివరకు మూడు %ఖ19 ాణ×%లలో తన కెప్టెన్‌తో కలిసి 123 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పిన వైభవ్ సూర్యవంశీ.. మొత్తంగా 5 సిక్సర్లు, 20 ఫోర్లతో ఇంగ్లాండ్‌కు సవాల్ విసిరారు. హెూవ్‌లో జరగనున్న %ాణ×% భారత అండర్ 19 జట్టు తరపున వైభవ్, ఆయుష్ ఓపెనింగ్ నాలుగోసారి దిగబోతున్నారు. అంతకుముందు వీరిద్దరూ కలిసి ఓపెనింగ్ చేసిన మూడు మ్యాచ్‌లు బంగ్లాదేశ్, పాకిస్తాన్, శ్రీలంకలతో జరిగాయి.



# టెస్ట్ ర్యాంకింగ్స్‌లో టాప్-10లో నలుగురు టీమిండియా ఆటగాళ్లు!

టెస్ట్ కొత్త ర్యాంకింగ్స్‌ను ఐసీసీ ప్రకటించింది. ఈ సారి టీమిండియా నుంచి నలుగురు ఆటగాళ్లు టాప్-10లో చోటు దక్కించుకున్నారు. బ్యాట్స్‌మెన్ జాబితాలో ఇద్దరు కనిపిస్తే, బౌలర్ల జాబితాలో ఒకరు చోటు దక్కించుకున్నారు. ఆల్ రౌండర్ల జాబితాలో టీమిండియా ప్లేయర్ నంబర్ వన్ ప్లేస్‌లో ఉండటం విశేషం. ఐసీసీ టెస్ట్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో ఉన్న బౌలర్ టీమిండియా ప్రధాన పేసర్ జస్ప్రీత్ బుమ్రా. హెడింగ్లీలో ఇంగ్లాండ్‌తో జరిగిన తొలి టెస్టులో 5 వికెట్లు తీసిన బుమ్రా 907 పాయింట్లతో అగ్రస్థానాన్ని నిలుపుకున్నాడు. బుమ్రా తప్ప, టీం ఇండియా నుంచి మరే ఇతర బౌలర్ కూడా బౌలర్ల జాబితాలో టాప్ టెన్‌లో చోటు దక్కించుకోలేదు.ఐసీసీ టెస్ట్ బ్యాట్స్‌మెన్ జాబితాలో టీమిండియా యువ బ్యాట్స్‌మన్ యశస్వి జైస్వాల్ 4వ స్థానంలో ఉన్నాడు. ఇంగ్లాండ్‌తో జరిగిన తొలి టెస్ట్ మ్యాచ్‌లో 101 పరుగులతో అద్భుతమైన సెంచరీ చేసిన జైస్వాల్ ఇప్పుడు 851 పాయింట్లతో 4వ స్థానంలో ఉన్నాడు. ఇంగ్లాండ్‌తో జరిగిన తొలి టెస్ట్ మ్యాచ్‌లో రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ సెంచరీలు చేసిన రిషబ్ పంత్ 801 పాయింట్లతో టెస్ట్ బ్యాట్స్‌మెన్ జాబితాలో 7వ స్థానానికి ఎగబాకాడు. ఇది భారత వికెట్ కీపర్ సాధించిన అత్యుత్తమ స్థానం. అంటే.. టీమిండియా నుండి ఏ వికెట్ కీపర్ కూడా టెస్ట్ ర్యాంకింగ్స్‌లో 800 పాయింట్లకు పైగా సాధించలేదు. ఇప్పుడు పంత్ 801 రేటింగ్‌తో ఏడో స్థానంలో నిలిచాడు. ఐసీసీ టెస్ట్ ఆల్ రౌండర్ ర్యాంకింగ్స్‌లో రవీంద్ర జడేజా కూడా అగ్రస్థానంలో ఉన్నాడు.

# కొత్త రూల్స్ ప్రవేశపెట్టిన ఐసీసీ

అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్(ఐసీసీ) నయా రూల్స్ ప్రవేశపెట్టింది. ఆటను మరింత రసవత్తరంగా మార్చేందుకు ఈ రూల్స్‌ను తీసుకొచ్చింది. వీటిలో కొన్ని రూల్స్ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2025-27 సైకిల్‌లో అమలు కానుండగా.. మరికొన్ని జూలై 2 నుంచి అమలులోకి రానున్నాయి.ఇప్పటికే పరిమిత ఓవర్ల క్రికెట్‌లో స్టాప్ క్లాక్ రూల్‌ను అమలు చేస్తున్నారు. స్లో ఓవర్ రేట్‌ను కట్టడి చేసేందుకు ఐసీసీ ఈ రూల్ తీసుకొచ్చింది. ఈ రూల్ ప్రకారం ఓవర్ ముగిసిన తర్వాత మరో ఓవర్‌ను 60 సెకన్లలో మొదలుపెట్టాల్సి ఉంటుంది. తాజాగా టెస్ట్ క్రికెట్‌లోనూ ఈ స్టాప్ క్లాక్ రూల్‌ను ఐసీసీ ప్రవేశపెట్టింది. ఈ రూల్ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2025-27తోనే అమల్లోకి వచ్చినట్లు తెలిపింది. ఈ రూల్ ఉల్లంఘిస్తే అంపైర్లు రెండు సార్లు వార్నింగ్ ఇస్తారు. మూడో సారి కూడా రిపీట్ అయితే ఐదు పరుగులు పెనాల్టీగా విధిస్తారు. బ్యాటింగ్ జట్టుకు అదనంగా 5 పరుగులు ఇస్తారు. అదే సమయంలో బౌలింగ్ జట్టు నుంచి 5 పరుగులను కట్ చేస్తారు. అయితే ప్రతీ 80 ఓవర్ల తర్వాత ఈ రూల్ రీస్టార్ట్ అవుతుంది. వన్డే, టీ20ల్లో ఈ రూల్ 2024 జూన్ నుంచే అమలు చేస్తున్నారు.ప్రస్తుతం వన్డే క్రికెట్‌లో రెండు బంతులు వాడుతున్నారు. ఇన్నింగ్స్ ప్రారంభం నుంచి 50 ఓవర్ల వరకు రెండు బంతులు ఉపయోగిస్తున్నారు. ఐసీసీ సవరించిన రూల్ ప్రకారం 34 ఓవర్ల వరకే రెండు కొత్త బంతులు వాడాల్సి ఉంటుంది. ఆ తర్వాత ఈ రెండు బంతుల్లో నుంచి ఒక్క బంతిని మాత్రమే ఉపయోగించాలి. బంతుల ఆకారం దెబ్బతినకుండా ఉండేందుకు ఈ నిర్ణయం తీసుకుంది. అనివార్య కారణాలతో మ్యాచ్ 35 ఓవర్లు లేదా అంతకు లోపే కుదించితే ఒక్క బంతితోనే ఆడాల్సి ఉంటుంది. ఈ రూల్ జులై 2న జరగనున్న శ్రీలంక- బంగ్లాదేశ్ మ్యాచ్?తో అమల్లోకి రానుంది.బౌండరీ లైన్‌పై ఫీల్డర్లు చేసే క్యాచ్ విన్యాసాలపై ఐసీసీ ఆంక్షలు విధించింది. ముఖ్యంగా ఫీల్డర్ బంతిని క్యాచ్ పట్టి.. ఆ తర్వాత సమన్వయం కోల్పోయి బౌండరీ లైన్ దాటినప్పుడు బంతిని గాల్లోకి విసిరేసి మళ్లీ అందుకోవడం చేస్తుంటారు. గతంలో బౌండరీ లైన్‌పై నేలకు తాకకుండా బంతిని ఎన్నిసార్లు పట్టుకున్నా అనుమతించేవారు. కానీ ఇక నుంచి బౌండరీ లైన్ ధాటరంటే.. మళ్లీ లోపలికి వచ్చి మాత్రమే బంతిని పట్టుకోవాలి. బయట మరోసారి బంతిని అందుకునేందుకు అవకాశం లేదు. అలా అందుకుంటే సిక్సర్‌గానే పరిగణిస్తారు. ఒకే ప్రయత్నంలో బంతిని లోపలికి వేసి వచ్చి క్యాచ్ అందుకోవాలి.కరోనా సమయంలో బంతికి సెలైవా(ఉమ్మి) రాయడాన్ని ఐసీసీ నిషేధించింది. ఐపీఎల్ 2025 సీజన్‌లో ఈ నిషేధాన్ని ఎత్తివేసినా..అంతర్జాతీయ క్రికెట్‌లో కొనసాగుతోంది. అయితే బౌలింగ్ టీమ్ బంతి మార్పు కోసం ఉద్దేశపూర్వకంగా ఉమ్మి రాసినా.. మార్చడం తప్పనిసరి కాదు. బంతి మార్పు అనేది అంపైర్లు తుది నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# ప్రతిష్ఠాత్మక ఆస్కార్ అకాడమీలో కమల్, ఆయుష్మాన్‌లకు చోటు



ప్రపంచ సినిమా రంగంలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావించే ఆస్కార్ అకాడమీలో భారతీయ నటులకు అరుదైన గౌరవం లభించింది. ప్రముఖ నటుడు కమల్ హాసన్‌తో పాటు బాలీవుడ్ హీరో ఆయుష్మాన్ ఖురానాకు అకాడమీలో సభ్యులుగా చేరాలంటూ ఆహ్వానం అందింది. ఈ మేరకు 'ది అకాడమీ ఆఫ్ మోషన్ పిక్చర్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్' తాజాగా విడుదల చేసిన కొత్త సభ్యుల జాబితాలో వీరి పేర్లు ఉన్నాయి.

ఈ ఏడాది ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల నుంచి మొత్తం 534 మంది ప్రతిభావంతులను ఆహ్వానించినట్లు అకాడమీ ఒక ప్రకటనలో పేర్కొంది. ఈ జాబితాలో భారత్ నుంచి కమల్ హాసన్, ఆయుష్మాన్ ఖురానాలతో పాటు కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో సత్తా చాటిన దర్శకురాలు పాయల్ కపాడియా, ఫ్యాషన్ డిజైనర్ మాక్సిమా బసు కూడా స్థానం సంపాదించారు. అకాడమీలో సభ్యత్వం పొందిన వీరందరికీ ఆస్కార్ అవార్డుల ఎంపిక ప్రక్రియలో ఓటు హక్కు లభిస్తుంది. నామినేషన్ల దశ నుంచి తుది విజేతలను ప్రకటించే వరకు జరిగే ఓటింగ్‌లో వీరు పాలుపంచుకుంటారు. ఈ ఏడాది ఆహ్వానం పొందిన 534 మందిలో నటీనటులు, దర్శకులతో పాటు మొత్తం 19 విభిన్న విభాగాలకు చెందిన సాంకేతిక నిపుణులు, నిర్మాతలు ఉన్నారని అకాడమీ వివరించింది. అంతేకాకుండా కొత్తగా చేరిన సభ్యుల్లో 41 శాతం మహిళలు ఉండటం గమనార్హం. ఇది అకాడమీలో వైవిధ్యాన్ని పెంచే దిశగా తీసుకుంటున్న చర్యల్లో భాగమని తెలుస్తోంది. ప్రపంచ సినిమాకు చెందిన అత్యుత్తమ ప్రతిభావంతులను అకాడమీలోకి స్వాగతించడం సంతోషంగా ఉందని నిర్వాహకులు తెలిపారు. ఇక, వచ్చే ఏడాది ఆస్కార్ అవార్డుల ప్రదానోత్సవం మార్చి 15న జరగనుంది. దీనికి సంబంధించిన నామినేషన్ల ప్రక్రియ జనవరి 12 నుంచి 16 వరకు కొనసాగుతుంది. నామినేషన్ల పరిశీలన అనంతరం తుది జాబితాను జనవరి 22న అధికారికంగా ప్రకటిస్తారు.

# భాగ్యం మాస్ రాంపేజ్ ..!

టాలీవుడ్ లో కాస్త టాలెంట్ ఉన్న హీరోయిన్ వస్తే చాలు ఆమెకు వరుస అవకాశాలు ఇస్తూ ఎంకరేజ్ చేస్తారు. అయితే ఇది అందరికీ జరుగుతుందా అంటే అలా కాదు. కొందరికి అది కూడా లక్ ఉన్న వారికి మాత్రమే అలా జరుగుతుంది. ప్రస్తుతం అలాంటి లక్కీ గాళ్ గా క్రేజీ ఛాన్స్ అందుకుంటుంది భాగ్య శ్రీ బోర్స్. మాస్ మహారాజ్ రవితేజతో మిస్టర్ బచ్చన్ సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చింది భాగ్య శ్రీ. హరీష్ శంకర్ ఇంట్రడ్యూస్ చేసే హీరోయిన్స్ కి అదేంటో బాగా కలిసి వస్తుంది. ఈ క్రమంలో మిస్టర్ బచ్చన్ ఫ్లాప్ అయినా కూడా భాగ్యానికి వరుస ఆఫర్లు వస్తున్నాయి. ప్రస్తుతం అమ్మడు కింగ్ డమ్, ఆంధ్రా కింగ్ తాలూకా, కాంతా సినిమాలు చేస్తుంది. ఈ సినిమాల్లో ఏ ఒక్కటి బ్లాక్ బస్టర్ పడ్డా అమ్మడిని ఆపడం ఎవరి వల్లా కాదు. ఇది చాలదు అన్నట్టుగా మరికొన్ని సినిమాలు వచ్చి యాడ్ అవుతున్నాయి. భాగ్య శ్రీ ఖాతాలో లేటెస్ట్ గా అక్కినేని అఖిల్ లెనిన్ కూడా వచ్చి చేరిందని టాక్. శ్రీలీల చేయాల్సిన ఆ సినిమా కాస్త ఆమెకు డేట్స్ అడ్జెస్ట్ అవ్వట్లేదని ప్రాజెక్ట్ నుంచి ఎగ్జిట్ కాగా ఆ ఛాన్స్ భాగ్య శ్రీ కొట్టేసింది. ఆల్రెడీ సితార బ్యానర్ లో కింగ్ డం చేస్తున్న భాగ్య శ్రీ పనిలో పనిగా మరో ఆఫర్ అందుకుంది. తెలుగులో ఒకే ఒక్క సినిమా అది కూడా ఫ్లాప్ అయిన కూడా భాగ్య శ్రీకి బంపర్ ఆఫర్లు.. చెప్పాలంటే ఒక దానికి మించి మరొక ఆఫర్ అన్నట్టుగా వస్తున్నాయి. అఖిల్ లెనిన్ ఛాన్స్ అయితే ఆమెకు నిజంగానే లక్కీ అనిపించేలా చేసింది. భాగ్య శ్రీ పర్ఫార్మెన్స్ విషయానికి వస్తే.. మిస్టర్ బచ్చన్ లో తన గ్లామర్ ట్రీట్ తో ఆడియన్స్ ని అలరించింది. అంతేకాదు ఆఫ్ స్క్రీన్ కూడా చాలా యాక్టివ్ గా కనిపించింది. అదే అమ్మడికి అవకాశాలు తెచ్చేలా చేస్తుంది. కింగ్ డం సినిమా నుంచి వచ్చిన సాంగ్ తో యూత్ ఆడియన్స్ కి దగ్గరైంది భాగ్య శ్రీ. చూస్తుంటే అమ్మడు టాలీవుడ్ లో కొన్నాళ్లు తన హవా కొనసాగించేలా ఉందనిపిస్తుంది. ఇక రిలీజ్ ల విషయానికి వస్తే భాగ్య శ్రీ నటించిన కింగ్ డమ్ నెక్స్ట్ మంత్ రిలీజ్ అవుతుంది. ఆంధ్రా కింగ్ తాలూకా కూడా త్వరలో రిలీజ్ అవబోతుంది. ఈ రెండు సినిమాలు హిట్లు పడితే మాత్రం భాగ్య శ్రీ రేంజ్ మరింత పెరిగే ఛాన్స్ ఉంది.




# బిగ్‌బాస్ 9 వచ్చేస్తోంది..

## 'ఈసారి చదరంగం కాదు రణరంగమే' అంటున్న నాగ్!




తెలుగు టెలివిజన్ ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్న రియాలిటీ షో 'బిగ్‌బాస్' కొత్త సీజన్‌పై అధికారిక ప్రకటన వెలువడింది. బిగ్‌బాస్ తెలుగు సీజన్ 9 త్వరలో ప్రారంభం కానుందని నిర్వాహకులు తాజాగా ప్రకటించారు. ఈ షోకు హోస్ట్‌గా కింగ్ అక్కినేని నాగార్జున వ్యవహరించనుండగా, "ఈ సారి చదరంగం కాదు.. రణరంగమే" అనే ఆసక్తికరమైన ట్యాగ్‌లైన్‌తో సరికొత్త ప్రోమోను విడుదల చేశారు. బిగ్‌బాస్ షోకు ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ప్రతీ ఏడాదిలాగే ఈసారి కూడా కొత్త సీజన్ కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. వారి నిరీక్షణకు తెరదించుతూ నిర్వాహకులు సీజన్ 9కి సంబంధించిన మొదటి అప్‌డేట్‌ను వీడియో రూపంలో పంచుకున్నారు. ఈ ప్రోమోలో వ్యాఖ్యాత నాగార్జున కనిపించి, రాబోయే సీజన్ మరింత వాడివేడిగా, ఉత్కంఠభరితంగా ఉండబోతోందని సంకేతాలిచ్చారు. గత సీజన్ల మాదిరిగా కాకుండా ఈసారి పోటీ మరింత తీవ్రంగా ఉండనుందని "చదరంగం కాదు.. రణరంగమే" అనే ట్యాగ్‌లైన్ స్పష్టం చేస్తోంది. వ్యూహాలు, ఎత్తుగడలతో సాగే ఆటలా కాకుండా, నిజమైన పోరాట క్షేత్రాన్ని తలపించేలా ఈ సీజన్ ఉంటుందని నిర్వాహకులు చెబుతున్నారు. ఈ ప్రకటనతో షోపై అంచనాలు ఒక్కసారిగా పెరిగిపోయాయి. హోస్ట్‌గా నాగార్జున కొనసాగడం ఈ షోకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తోంది. తనదైన శైలిలో కంటెస్టెంట్లతో వ్యవహరిస్తూ, వీకెండ్ ఎపిసోడ్లను రక్తి కట్టించడంలో ఆయన విజయం సాధించారు. మరోసారి ఆయన హోస్టింగ్‌లో బిగ్‌బాస్ హౌస్‌లో ఎలాంటి డ్రామా, వినోదం పండనుందోనని ప్రేక్షకులు ఆసక్తిగా గమనిస్తున్నారు. ప్రస్తుతం ఈ ప్రోమో సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా, కంటెస్టెంట్లు ఎవరనే దానిపై ఊహాగానాలు మొదలయ్యాయి. బిగ్‌బాస్ సీజన్ 9 ప్రారంభ తేదీని ఇంకా అధికారికంగా ప్రకటించనప్పటికీ, ప్రోమో విడుదలతో షో సందడి మొదలైంది. త్వరలోనే షోకు సంబంధించిన మరిన్ని వివరాలు, కంటెస్టెంట్ల జాబితా వెల్లడయ్యే అవకాశం ఉంది. ఈసారి 'రణరంగం'లో ఎవరు నిలుస్తారు, ఎవరు గెలుస్తారనేది చూడాలి



# 'కన్నప్ప' మరో లెవెల్

మంచు విష్ణు హీరోగా, ఆయన తండ్రి మోహన్ బాబు నిర్మాణంలో ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కిన 'కన్నప్ప' చిత్రం పాన్-ఇండియా స్థాయిలో ఈ రోజు ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ సినిమాను తాజాగా మంచు విష్ణు సోదరుడు మంచు మనోజ్ వీక్షించారు. అనంతరం ఆయన ఈ చిత్రంపై చేసిన వ్యాఖ్యలు ఆసక్తికరంగా మారాయి. కుటుంబ విభేదాలను పక్కనపెట్టి మనోజ్ తన అన్న సినిమాను వీక్షించడం విశేషం. హైదరాబాద్‌లోని ఐమ్యాక్స్ థియేటర్‌లో అభిమానుల సమక్షంలో 'కన్నప్ప' సినిమా చూసిన అనంతరం మనోజ్ మీడియాతో మాట్లాడారు. సినిమా చాలా బాగుందని కొనియాడారు. ముఖ్యంగా సినిమాలో ప్రభాస్ నటన గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు. "ప్రభాస్ ఎంట్రీ ఇచ్చిన తర్వాత సినిమా మరో లెవెల్‌కు వెళుతుంది. చివరి 20 నిమిషాలు అదిరిపోయింది. క్లైమాక్స్‌లో నటీనటులు ఇంత గొప్పగా నటిస్తారని కలలో కూడా ఊహించలేదు. సినిమాలో ప్రతి ఒక్కరూ అద్భుతంగా నటించారు. ప్రభాస్ యాక్టింగ్ అదిరింది. అన్న కూడా ఇంత బాగా చేస్తారని అస్సలు ఊహించలేదు. ఈ సినిమా ఘన విజయాన్ని అందుకోవాలని ప్రార్థిస్తున్నా" అని మనోజ్ అన్నారు.

# యోధురాలిగా రష్మిక సరికొత్త అవతారం..

నేషనల్ క్రష్ రష్మిక మందన్న తన కెరీర్‌లో వేగం పెంచారు. ఇటీవలే 'కుబేర' చిత్రంతో మంచి విజయాన్ని అందుకున్న ఈ అందాల భామ, ఇప్పుడు మరో ఆసక్తికరమైన పాన్ ఇండియా ప్రాజెక్ట్‌ను ప్రకటించారు. 'మైసా' అనే పేరుతో తెరకెక్కనున్న ఈ సినిమాలో రష్మిక మునుపెన్నడూ కనిపించని సరికొత్త పాత్రలో దర్శనమివ్వనున్నారు. ఈ మేరకు విడుదల చేసిన టైటిల్ పోస్టర్ ప్రేక్షకుల్లో ఉత్కంఠను రేకెత్తిస్తోంది. ఈ చిత్రానికి రవీంద్ర పూలే దర్శకత్వం వహించనుండగా, అన్‌ఫార్ములా ఫిల్మ్స్ సంస్థ నిర్మిస్తోంది. తెలుగుతో పాటు మరో నాలుగు భాషల్లో పాన్ ఇండియా స్థాయిలో 'మైసా' విడుదల కానుంది. చిత్ర బృందం విడుదల చేసిన టైటిల్ పోస్టర్‌లో రష్మిక యోధురాలిగా, అత్యంత భయంకరమైన అవతారంలో కనిపించారు. "ధైర్యం ఆమె బలం. సంకల్పంలో లేదు కనికరం.. ఆమె గర్జన వినడానికి కాదు.. భయపెట్టడానికి" అనే శక్తివంతమైన వ్యాఖ్యను పోస్టర్‌కు జోడించి మేకర్స్ సినిమాపై అంచనాలను పెంచారు. ఈ కొత్త ప్రాజెక్ట్ గురించి రష్మిక స్పందిస్తూ... "నేను ఎప్పుడూ కొత్తదనం, వైవిధ్యం ఉన్న కథలకే ప్రాధాన్యత ఇస్తాను. 'మైసా' అలాంటి చిత్రమే. ఇది నేను ఇంతకు ముందెన్నడూ చేయని పాత్ర, అడుగుపెట్టని ప్రపంచం. ఈ సినిమాను మీ ముందుకు తీసుకురావడానికి ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను. ఇది ఆరంభం మాత్రమే" అని ఆమె తెలిపారు.

